# పద్మనగర్ జంక్షన్ పనులు పరిశీలించిన కలెక్టర్



2లో...

కరీంనగర్, ప్రభాతవార్త: స్మార్ట్ సిటీలో భాగంగా జిల్లా కేంద్రంలోని పద్మనగర్ జంక్షన్ లో త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనుల కోసం స్థలాన్ని మేయర్ సునీల్ రావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి సోమవారం పరిశీలించారు. రూ.65 లక్షలతో పద్మనగర్ జంక్షన్ ను అభివృద్ధి చేసేందుకు అధికారులు నిర్ణయించారు.


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 19, నవంబర్ 2024 | 16 పేజీలు


## రేపు వేములవాడకు
# సిఎం రేవంత్



2లో...

**సిఎం పర్యటన సందర్భంగా ముమ్మర ఏర్పాట్లు**

**యుద్ధ ప్రాతిపదికన సిద్ధమవుతున్న సభా ప్రాంగణం**

వేములవాడ, ప్రభాతవార్త: రేపు వేములవాడకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. వేములవాడలో సిఎం పర్యటన ముమ్మరంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. బుధవారం ఉదయం 9.15గంటలకు జిల్లా పర్యటన మొదలై, మధ్యాహ్నం 1.40గంటల వరకు కొనసాగనుంది. ముందుగా సిఎం రేవంత్ రెడ్డి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం ఆలయంలోని కార్యాలయంలో అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై అధికారులతో చర్చించనున్నారు. అక్కడి నుంచి వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో సభా ప్రాంగణం వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. ఈ మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేపడుతున్నారు. సిఎం పర్యటనకు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై ఇప్పటికే అదనపు కలెక్టర్ ఎస్.ఖీమ్యానాయక్, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రంలోగా హెలిప్యాడ్ సిద్ధం చేయాలని ఆర్అండ్బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## వేములవాడకు
# సిఎం వరాల జల్లు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజ్ఞప్తికి స్పందన**

**రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.76కోట్ల నిధులు విడుదల**

**ప్రధాన రోడ్డుకు రూ.47కోట్లు మంజూరు**

**127.65 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**హర్షం వ్యక్తం చేసిన నియోజక వర్గ ప్రజలు**

**ఫలిస్తున్న ఆది శ్రీనివాస్ కృషి**

16లో...

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ నియోజక వర్గంపై సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రిని కలిసినప్పుడల్లా ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేయడంతో నియోజక వర్గంలోని అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

## దళితబంధు సాధన సమితి నేతల
# అరెస్టులు.. రిమాండ్

**ప్రశ్నించే దళితులు శత్రువులు అవుతున్నారు..?**

**ప్రశ్నించకపోతే.. బానిసలు కారా..?**

**అంబేద్కర్ ఆశయాలకు అడ్డుకట్టవేయడం కాదా..?**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: మన దేశంలో గల్లీ నుండి ఢిల్లీ దాక ఎన్నికలు జరిగే సమయాలలో మన రాజకీయ పార్టీల నేతలు, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీల సంక్షేమం మా పార్టీ ఎజెండా అంటారు. ఇక్కడ జెండాలు వేరైన, అధికారంలో ఉన్న పార్టీల ఎజెండాలు దళితులను ప్రత్యేక్షంగా, పరోక్షంగా వాళ్ల హక్కులను కాలరాయడం, వాళ్లను అడ్డుకోవడం అంబేద్కర్ ఆశయాలకు అడ్డుకట్టవేయడం కాదా..? అంటూ దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 2021 కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఉపఎన్నిక భారతదేశ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఎన్నిక అని, రాజకీయ పరిశీలకులు నేటికి తెగేసి చెబుతున్నారు. ఆ సమయంలో అప్పుడు అధికారంలో ఉన్న పార్టీని ఈ రాష్ట్రంలోని 33జిల్లాల దళితులు, దళితబంధు పథకం అడిగారా..? హుజురాబాద్ నియోజకవర్గాన్ని పైలేట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని, అప్పటి అధికార ప్రభుత్వం అమలు చేసింది.

2లో...

# రేపు వేములవాడకు సిఎం రేవంత్

మొదటి పేజి తరువాయి...

ఈ మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేపడుతున్నారు. సిఎం పర్యటనకు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై ఇప్పటికే అదనపు కలెక్టర్ ఎస్.ఖీమ్యానాయక్, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం లోగా హెలిప్యాడ్ సిద్ధం చేయాలని ఆర్అండ్‌బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. షామియానా, బారికేడింగ్ చేసి భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. శానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు సమకూర్చాలని, ఒక్కో గ్యాలరీలో మానిటరింగ్ చేసేందుకు ఒక మండల స్థాయి అధికారి ఉంటారని పేర్కొన్నారు. బహిరంగ సభ కోసం బస్సులను సమకూర్చాలని సూచించారు. విఐపి, డయాస్, డ్యూటీ రిసెప్షన్, మీడియా, తదితర పాస్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. గెస్ట్‌హౌస్‌లో సదుపాయాలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శన ఏర్పాట్లను, భోజన వసతి, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పోలీసు శాఖ తరుపున పటిష్ట బందోస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అంబులెన్స్, బ్లడ్ నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. విద్యుత్‌సరఫరాకు అంతరాయం కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా చూడాలని అన్నారు.

## పద్మనగర్ జంక్షన్ పనులు పరిశీలించిన కలెక్టర్



మొదటి పేజి తరువాయి...

రూ.65 లక్షలతో పద్మనగర్ జంక్షన్ ను అభివృద్ధి చేసేందుకు అధికారులు నిర్ణయించారు. జంక్షన్ పనులు ఎంత విస్తీర్ణంలో చేపట్టాలన్న విషయమై స్మార్ట్ సిటీ, మునిసిపల్, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలెక్టర్, మేయర్ చర్చించారు. పద్మనగర్ బైపాస్ రోడ్డు నుండి వాహనాలు సజావుగా వెళ్లేందుకు, సిటీలోకి వచ్చే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఉన్న స్థలంలోనే అభివృద్ధి పనులు చేసేలా ఒక డిజైన్ ని సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. స్మార్ట్ సిటీ అధికారులతో కోఆర్డినేషన్ చేసుకోవాలని మున్సిపల్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లకు సూచించారు.

# దళితబంధు సాధన సమితి నేతల అరెస్టులు.. రిమాండ్‌లు

మొదటి పేజి తరువాయి...

వేలాది దళిత కుటుంబాలకు ఆర్థికంగా ఒక్కొక్క యూనిట్‌కు 10లక్షల రూపాయల చొప్పున అనేక రూపాలలో, దళితులకు నిధులు మంజూరు చేసినప్పటికి ఆనాడు కొన్ని అనివార్య కారణాల వల్ల, ఇంకో 10 శాతం మంది దళితులకు 5లక్షల రూపాయల మేర ఒకటోవ విడుత నిధులు మంజూరై, రెండోవ విడుత నిధులు లబ్దిదారుల ఖాతాలో అప్పుడే ప్రభుత్వం జమ చేసింది. ఎన్నికల ముందు ఎన్నికల నియమావళి వర్తించిన..? ఎన్నికల తర్వాత ఆ నిధుల లబ్దిదారుల బ్యాంకు ఖాతాలను ఫ్రీజింగ్ చేసారు. ఇంతకి చేసింది.. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వామా..? ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాం గ్రెస్ ప్రభుత్వమా..? అన్న నిగ్గును తేల్చువల్సింది. ఇప్పటికి అధికార ప్రభుత్వం. అది తేటతెల్లం కావాలి.. హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితులపైన అన్ని రాజకీయ పార్టీలు ఎక్కడలేని ప్రేమలను ఒలకబోస్తున్నాయి. అవి వారి రాజకీయ లబ్దికోసం కావచ్చు.. ? దళితుల మద్దతు పొందడం కోసం కావచ్చు..? మరేదైన కావచ్చు..? ఇక్కడ చేయవల్సిందల్ల అన్ని రాజీకయ పార్టీల నేతలు దళితబంధు పథకంలోని లబ్దిదారుల శ్రేయస్సు కోరాలి. వారి నిధులు వాళ్లకు చెందేలా చూడాలి. ఇక్కడ హుజురాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్నది కేవలం రాజకీయ పార్టీల అధిపత్య పోరులో దాగి ఉన్న మర్మం ఎమిటి..? దళితులు బాగుపడాలని అధికార, ప్రతిపక్ష, రాజీకయ పార్టీల నేతలకు ఉంటే వారి నిధులు వాళ్లకు మంజూరు చేసి, ఆ దళితుల మన్నలను పొందాలి కానీ, అన్నం పెట్టుమని రోడ్డెక్కి అరుస్తున్న దళితులను రాజకీయ పార్టీల రంగులు దళితులకు పులుముతూ, వారిని అరెస్టులు చేయడం..? వారిని అడ్డుకోవడం...? వారిని పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లడం అంబేద్కర్ రాజ్యాంగ ఆశయాలకు తూట్లు పొడిచినట్లు కాదా..? దళితులు భారతీయ పౌరులు కాదా..? అడగకుండానే దళితబంధు రూపంలో అన్నం పెట్టి, నోటికాడ పెట్టిన బుక్కను లోనికి పోకుండా పోలీసుల అరెస్టుల పేరున వారి రెక్కలను విరిచి వెనుకు కట్టేయడం దళితుల శ్రేయస్సు అవుతుందా..? అంటూ దళిత సంఘాల నేతలు గగ్గోలు పెడుతున్నారు. ప్రజాస్వామ్య సంక్షేమ పథకాలలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న దళితులను ఆదుకునేందుకు, ఆ పథకాలలో చేపట్టిన లబ్దిదారులకు మేలు జరుగుతుందంటే.. ఖచ్చితంగా ఆ పథకాన్ని ఏ ప్రభుత్వమైన యదావిధిగా కొనసాగించాలి. అప్పుడే ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ ప్రజల జపాలు చేస్తున్న రాజకీయ పార్టీలు నిజమైన ప్రజాసంక్షేమవాదులు అవుతారు. అప్పుడే వారి మన్నలను పొందుతారు.

### ఈ అక్రమ అరెస్టులు, రిమాండ్‌లు ఏమిటి..?

హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 9వ తేదిన దళితబంధు రెండోవ విడుత నిధులు విడుదల చేయాలని, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా నిర్వహించగా, ఆ దర్నాను పోలీసులు అడ్డకునే రీతిలో అనేకమైన అవరోదాలు ఏర్పడి, దర్నా సమస్యాత్మకంగా... శాంతిభద్రతల సమస్యగా పరిగణించిన పోలీస్ అధికారులు అనేక మందిపై కేసులు బనాయించారు. నేడు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కరీంనగర్, వరంగల్ జిల్లాలకు వస్తున్న సందర్భంగా దళితబంధు లబ్దిదారులు ఎక్కడైన ఆందోళన దిగే అవకాశం ఉందన్న ఇంటలిజెన్స్ వర్గాల సమాచారం మేరకు హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని దళిత బంధు సాధన సమితి ముఖ్య నేతలను ఉదయం నుండి సాయంత్రం వరకు అరెస్టులు చేసి, రిమాండ్‌కు తరలించారు. దీనితో నియోజకవర్గంలో సర్వత్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. జమ్మికుంటలో దళిత సంఘాల నాయకులు కె సురేష్, బండారి ప్రశాంత్, కొలిపాక రక్షిత్, అరెపల్లి సంపత్, పాతకాల సురేష్, మంద రాజేష్, పాతకాల రమేష్‌లను అరెస్టు చేయగా, హుజురాబాద్‌లో దళిత సంఘాల నాయకులు ప్రవీణ్, సుధాకర్, వీణవంక మండలంలో దాసారపు గౌరయ్య, పుల్లూరి సంపత్, దూడపాక రవి, గురకుంట్ల రాకేష్, దాసారపు నాగరాజు, మహాంకాలి రమేష్, గాజుల కుమార్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపగా, ఇల్లందకుంట మండలంలో నలుగురు దళిత సాధన సమితి నేతలను అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### దళితబంధు బాధితుల అరెస్టులు దుర్మార్గం.. ఎమ్మెల్యే కౌశిక్

హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాలకు చెందిన దళితబంధు సాధన సమితి నేతలను, పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడం వారిని రిమాండ్‌కు పంపడం దుర్మార్గమైన చర్య అని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టులపై నిప్పులు చెరిగారు. దళితుల హక్కులను కాపాడవల్సిన పాలక ప్రభుత్వం పోలీసులే దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడం వారి హక్కులను కాలరాయడం, వారిని అరెస్టులు చేసి రిమాండ్‌కు పంపడం ఆవేదన కల్గిస్తుందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు మొదటి విడుత 5లక్షలు పొందిన లబ్దిదారులందరికి, మిగతా సొమ్ము వారి ఖాతాల నుండి వారికి చేరే వరకు దళితబంధు ఉద్యమం ఆగదని, దళితుల కోసం ఎంతటి పొరాటానికైన ముందుండి నియోజకవర్గ ప్రజల సహాకారంతో ప్రజాస్వామ్యబద్దంగా పొరాడుతానని, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. అరెస్టు చేసిన దళితనేతలందరిని తక్షణమే విడుదల చేయాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరిరచాలి




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులున్నారు.

### రాజన్న ఆలయ అభివృద్ధికి ఒక్క ఇటుక కూడా పెట్టని కెసిఆర్

**- రాజన్న ఆలయానికి సిఎం రేవంత్ రెడ్డి రాక చారిత్రత్మక ఘట్టం**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ఏటా వంద కోట్లు వెచ్చించి 500 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి ఒక్క ఇటుక కూడా పెట్టలేదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 20న వేములవాడలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సభా ప్రాంగణ ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ అభివృద్ధికి కృషి చేస్తానని అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ అదే రోజు ఇదే వేదికగా ముంపు గ్రామాలకు కూడా న్యాయం చేస్తానని, డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తానని హామీ ఇచ్చి వెళ్లాడని, కానీ ఏనాడూ మళ్లీ పట్టించుకోలేదని అన్నారు. కానీ టిపిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముంపు గ్రామాల్లో పర్యటించినప్పుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ముంపు గ్రామాల సమస్యలతోపాటు ఆలయ అభివృద్ధి ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు ముంపు గ్రామాల సమస్యలతోపాటు ఆలయ అభివృద్ధి ఒక్కొక్కటిగా చేస్తున్నారని అన్నారు. గతంలో సిఎంగా కెసిఆర్, సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఉన్న కెటిఆర్ పట్టించుకోని క్రమంలో తాము అధికారం చేపట్టిన వెంటనే నేతన్నల 30 ఏళ్ల చిరకాల వాంఛ నెరవేర్చే క్రమంలోయారన్ డిపో, నూలు డిపో ఏర్పాటుకు రూ.50కోట్లు కేటాయించి నేతన్నలకు అండగా నిలుస్తున్నామని అన్నారు. వేములవాడను టెంపుల్ సిటీగా మార్చే క్రమంలో ఇప్పటికే రాజన్న ఆలయ విస్తరణ పనులకు బడ్జెట్‌లో రూ.50కోట్లు కేటాయించగా, తాజాగా రోడ్ల విస్తరణ కొరకు మరో 26 కోట్లు మొత్తం 76 కోట్లకు సంబంధించి పరిపాలన అనుమతులు రావడం జరిగిందని అన్నారు. పట్టణంలో రోడ్ల విస్తరణ, మూడో బ్రిడ్జీ నిర్మాణం కొరకు మంత్రుల సహకారంతో 47 కోట్లపైచిలుకు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. సంకెపల్లి గ్రామ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే నిర్వాసితుల డబుల్ బెడ్ రూం ఇండ్ల సమస్యను తీరుస్తామని చెప్పి 4696 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. వేములవాడ రాజన్న ఆలయానికి సిఎం రేవంత్ రెడ్డి రావడం ఒక చారిత్రాత్మక ఘట్టం కానుందని, ఇది రాజన్న భక్తులకు గుండె ఉప్పొంగే సమయమని అన్నారు. 20న వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభ స్థలానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.



# లక్ష రూపాయల అపరాధ రుసుము చెల్లింపు

**పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త:** బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన మహిళ లక్ష రూపాయల అపరాధ రుసుమును సోమవారం చెల్లించినట్లు పెద్దపల్లి ఎక్సైజ్ సిఐ ఎన్. నరేందర్, ఎస్ఐ ఇ.సరిత తెలిపారు. పెద్దపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన నాటు సారా విక్రయించే బొదాసు కనకలక్ష్మిని మే 18, 2024న లక్ష రూపాయల పూచికత్తుపై పెద్దపల్లి తహాశీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘిస్తూ కనకలక్ష్మి అక్టోబర్ 21, 2024న నాటు సారాయి విక్రయిస్తూ పట్టుబడినట్లు ఆయన తెలిపారు. దీంతో కనకలక్ష్మి అపరాధ రుసుము లక్ష రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. ఎవరైనా నిషేధిత నాటు సారాయి వ్యాపారం చేస్తూ పట్టుబడితే బైండోవర్ నిబంధనల కింద లక్ష రూపాయల జరిమానా లేదా సంవత్సరం జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఎక్సైజ్ సిఐ ఎన్. నరేందర్, ఎస్ఐ ఇ.సరిత హెచ్చరించారు.



# తప్పిన గ్రానేట్ బండ రాళ్ళ పెను ప్రమాదం

### -డ్రైవర్ అజాగ్రత్తతో లారీ నుండి కింద పడిన వైనం
### -ప్రభాత వార్త ముందే చెప్పింది ప్రమాదం పొంచి ఉన్నదని

చిగురుమామిడి, ప్రభాతవార్త





చిగురుమామిడి మండలంలో గుట్టల్ని పిండి చేసి యథేచ్ఛగా గ్రానేట్ క్వారీ తవ్వకాల కోట్లాది రూపాయల వ్యాపారంతో దూసుకుపోతుంది. వేళా పాళ లేదు, రాత్రి, పగలు లేదు గ్రానేట్ బండ రాళ్ళను లారీలలో తరంచడంలో కనీస నిబంధనలు పాటించరు, రాళ్ళను లారీలో తరలించడంలో లారీ సామ ర్థ్యం కూడా చూడరు, కింద పడ˘కుండా కనీస జాగ్రత్తలు పాటించరు. ఇదిలా ఉంటే ఆదివారం రోజున రాత్రి సమయంలో కరీంనగం˘వైపు వెళుచున్న గ్రానేట్ లారీ (నెంబర్: టీఎస్ 02 యూబీ 7151) గలది రెండు బండ రాళ్ళను తీసుకొని చిగురుమామిడి పాంబండ పంచముఖ హనుమాన్ ఆలయం దాటిన తర్వాత ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి కుడి వైపుకు అజాగ్రత్తగా మలపడం వలన లారీ లోని రెండు గ్రానేట్ బండ రాళ్ళు రోడ్డుకు పక్కకు పడినట్లు సంఘటన స్థలానికి అతి సమీపంలో ఉన్న నవాబుపేట గ్రామస్థులు తెలిపారు. అత్యంత బరువు కలిగిన ఆ రాళ్ళు కింద పడిన ప్రమాద సమయంలో సమీపంలో ఎవరు లేకపోవడం వలన పెను ప్రమాదం తప్పింది. ఓవర్ లోడ్‌తో గ్రానేట్ బండ రాళ్ళ లారీలతో ప్రమాదం పొంచి ఉన్నదని ప్రభాతవార్త ఇప్పటికే పలు కథనాల ద్వారా చెప్పింది. నిత్యం ఇదే బండ రాళ్ళతో జనంలో నుండి లారీలు వెళుతున్నప్పుడు ప్రాణాలు అరి చేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని, ప్రమాదం ఎప్పుడు సంభవిస్తుందో అని ప్రభాతవార్తతో ఎన్నో మార్లు ఆరోపించారు. ఇప్పటికైనా కనీస నిబంధనలు పాటించకుండా ఓవర్ లోడ్‌తో గ్రానేట్ బండ రాళ్ళను ప్రధాన రహదారిపై నుండి తరలిస్తే అడ్డుకుంటామని కొండాపూర్, సుందరగిరి, చిగురుమామిడి, సీతారాంపూర్, చిన్న ముల్క నూర్ గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

### అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు

**-ఎస్సై బండి రాజేష్**



లారీ సామర్థ్యానికి మించి, గ్రానేట్ బండ రాళ్ళ ఓవర్ లోడ్‌తో అజాగ్రత్తగా, నిర్ల క్ష్యంతో లారీ నడిపి ప్రమాదానికి కార కుడైన డ్రైవర్ స్వా మిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. వీరు మా ట్లాడుతూ నిబం ధనలకు విరుద్ధంగా, ఓవర్ లోడ్‌తో, నిర్ల క్ష్యంగా, అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రమాదానికి కారణం అయిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మైనర్లు వాహనాలు నడిపినా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలతో రోడ్డెక్కితే చర్యలు తప్పవని ఎస్సై బండి రాజేష్ తెలుపుతున్నారు.




## 28 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టుకున్న రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు

మంథనిరూరల్,ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమీషనరేట్ మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందిళ్ల బ్యారేజ్ గుండా పిడియస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్సు సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో, ఎస్ఐ రాజేష్, టాస్క్ ఫోర్సు సిబ్బంది సుందిళ్ల బ్యారేజ్ వద్ద బొలెరో వాహనం నెంబర్ టీఎస్ 19 టిఏ 5137ను ఆపి తనిఖీ చేయగా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 28 క్వింటల్ల పిడిఎస్ బియ్యం ని గుర్తించడం జరిగింది. వెంటనే నిందితున్ని అదుపు లోకి తీసుకోని పిడిఎస్ బియ్యం 28 క్వింటాళ్ళు వాహనం స్వాధీనం చేసుకోవడం జరిగింది. కుమార్, మల్లయ్య, పిడీఎస్ బియ్యం అమ్మిన వ్యక్తి మంథని కీ చెందిన సందీఫ్ పరార్ లో ఉన్నట్లు వారు తెలిపారు.స్వాదినపరుచుకున్న 28 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం , బొలెరో వాహనం, నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మంథని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది.

## రైలు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

ఓదెల ప్రభాత వార్త.

ఓదెల మండల కేంద్రంలో ని రైల్వే స్టేషన్లో ఇంటర్సిటీ రైలు దిగే క్రమంలో సోమవారం ప్రమాదవశాత్తు రైలు కిందపడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన ఓదెల రైల్వే స్టేషన్ లో చోటుచేసుకుంది, స్థానికుల వివరాల ప్రకారం పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన అరికిల్ల నరసమ్మ (60) ఓదెలకు కొండ్ర లస్మవ్వ దశదినకర్మ కార్యక్రమానికి వదలకు వస్తున్న క్రమంలో ఇంటర్ సిటీ రైలు నుండి ఓదెల రైల్వే స్టేషన్ లో దిగుతుండగా రైలు కదలడం తో ప్లాట్ఫామ్, రైలు మధ్యలో ఇరుక్కొని పట్టాలపై పడి మృతి చెందింది, ఈ ఘటన తోటి ప్రయాణికులను మరియు స్థానికులను కలిసివేసింది

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సుడా చైర్మన్

- అధికారులు,మిల్లర్లు సహకరించాలని కోరిన సుడా చైర్మన్
-రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు దోపిడీకి గురైందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతును అన్ని విధాలుగా ఆదుకుంటుదని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం చర్లభూత్కూర్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు జరిగే విధానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. గతంలో నలభై కిలోల బ్యాగుకు అదనంగా మూడు నుండి ఆరు కిలోల వరకు తప్ప, తరుగు పేరు మీద రైతును దోచుకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతును అన్ని రకాలుగా ఆదుకుంటుందని నరేందర్ రెడ్డి అన్నారు.గన్ని సంచి బరువుతో కలిపి నలభై ఒక్క కిలోనే తూకం వేయాలని అందుకు మిల్లర్లు కూడా సహకరించాలని నరేందర్ రెడ్డి కోరారు. కరీంనగర్ జిల్లాలో గత ఏడాది ఈతేదీ వరకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో 65 వేల 732 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే, ఈ ఏడాది ఇప్పటివరకు వరకు 81 వేల 631 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగిందన్నారు.. 62 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ అయ్యాయని తెలిపారు. సన్నాలకు బోనస్ కూడా వెంటనే జమ అవుతున్నాయని ఇచ్చిన మాట మీద నిలబడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.రైతుల సమక్షంలో కొనుగోలు కేంద్రం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి



పాలాభిషేకం ఆయన చేశారు.ఈ కార్యక్రమంలో రైతులతో పాటు సిఈవో మహేష్,కూర నరేష్ రెడ్డి,రంగా రెడ్డి,వీరు రాయమల్లు,నర్సింహ రెడ్డి,ఒగ్గు మల్లయ్య,కొండయ్య,కవ్వంపల్లి వెంకటేశం,ఆకుల పద్మ,తాటి సరోజ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా తోడేటి

**- మహిళా విభాగం కార్యదర్శిగా అనుముల**

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కార్య దర్శిగా గోదావరిఖనికి చెందిన తోడేటి శంకర్ గౌడ్, మహిళా విభాగం రాష్ట్ర కార్య దర్శిగా అను ముళ కళావతి నియమి తులయ్యారు. తెలం గాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఈ మేరకు వీరి నియామకాన్ని ప్రకటిం చారు. అదే విధంగా జిల్లా కార్యదర్శిగా బొడ్డు రవీందర్, రామగుండం నియోక వర్గ కన్వీనర్‌గా పిడుగు కృష్ణ, కార్పొరేషన్ అధ్యక్షునిగా జక్కుల తిరుపతిలను నియమి స్తున్నట్లు తెలిపారు. వారికి నియామక ఉత ర్వులు అందజేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసి ఉద్యమ కారులను గుర్తించి నియమించడం పట్ల నియమితులైన వారు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఫోరం చేసే ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యులవుతామని, ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు.

# అంబేడ్కర్ నగర్ మంచినీటి సమస్యను పరిష్కరించిన చైర్‌పర్సన్

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని అంబేడ్కర్ నగర్‌లో గత కొద్ది రోజుల నుండి ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి పరిష్కరించారు. పోస్టా ఫీస్ నుండి జూనియర్ కళాశాల వరకకు సైడ్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతున్న సమయంలో అంబేడ్కర్ నగర్‌కు వెళ్లే మంచినీటి పైపులైను పగిలిపోవటంతో గత నాలుగు రోజుల నుండి వారికకి మంచినీటి సరఫరాలేకుండా పోయింది. కాగా అంబేడ్కర్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్య పరిష్కారం అయ్యే వరకు మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి అంబేడ్కర్ నగర్ కు వాటర్‌ట్యాంకర్ల ద్వార మంచినీటిని సరఫరా చేశారు. డ్రైనేజీ నిర్మాణం సమయంలో పైపు లైన్ పగిలిపోవటంతో ఈ సమస్య ఏర్పడిందని ఆమె తెలిపారు. పగిలిన పైప్‌ల స్థానంలో కొత్తపైపులను ఏర్పాటు చేసి అంబేడ్కర్ నగర్ ప్రజల మంచినీటి సమస్యను పరిష్కారం చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సీపతి బానయ్య,



మున్సిపల్ కమీషనర్ మనోహార్, కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కాం గ్రెస్ పార్టీ బిసిసెల జిల్లా ఉపాధ్యక్షుడు పర్శవేన మోహన్‌యాదవ్‌తో పాటు పలువురు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్షకు 2366మంది గైర్హాజరు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షకు 2366మంది గైర్హాజరైనట్లు తెలిపారు. సోమవారం గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని జనగామ మున్సిపాలిటీలో రెండవ రోజు గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పర్యటించి ధర్మకంచలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, నెహ్రూపార్కులోని సెయింట్‌పాల్స్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల హాజరు శాతంను అడిగి తెలుసుకున్నారు. ధర్మకంచలోని కళాశాలలో 240మందికి గాను 67మంది గైర్హాజరు కగా, 173మంది పరీక్షలకు హాజరయ్యారని, మొత్తంగా గ్రూప్-3 పరీక్షకు 5446మంది హాజరుకావాల్సి ఉండగా 2366మంది గైర్హాజరు కాగా, 3080మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.


**పాస్‌పోర్టు పోయినది**

పన్నాల రాజేంధర్ తండ్రి ప్రతాప్‌రెడ్డి గ్రామం కట్లకుంట,మండలం మేడిపల్లి,జిల్లా జగిత్యాల అను నా యొక్క పాస్‌పోర్టు ఎ5182595 నెంబరు గలది.మా ఇల్లు కూల్చి వేసి కొత్త ఇల్లు కట్టుకునేటప్పుడు ఎక్కడో పోయినది.ఎవరికైనా దొరికితే 8497912214 కు సంప్రదించగలరు.

**పేరు మార్పు**

పన్నాల రాజేంధర్ తండ్రి ప్రతాప్‌రెడ్డి గ్రామం కట్లకుంట, మండలం మేడిపల్లి,జిల్లా జగిత్యాల అను నా యొక్క పాస్‌పోర్టు ఎ5182595 గల పాస్‌పోర్టులో నా పేరు పన్నాల రాజేంధర్‌గా ఉన్నది.కానీ నా ఆధార్‌కార్డులో పన్నాల రాజేంధర్‌రెడ్డిగా ఉన్నది.కావున ఆధార్ కార్డులో ఉన్న విధంగా నా పేరును పరిగణించగలరు.

# సీఎం పర్యటన వేళ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో ట్రాఫిక్ మళ్ళింపుతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయబడుతాయి. హైదరాబాద్, ఖమ్మం, హుజురాబాద్, ములుగు మరియు అపై ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు క్రింది తెలిపిన విధంగా ఆయా మార్గాల్లో ప్రయాణించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వాహనదారులకు సూచించారు. హుజురాబాద్ వైపు నుండి హైదరాబాద్, ఖమ్మం ప్రాంతాలకు వెళ్ళే వాహనాలు చింతగట్టు ఓ.ఆర్.ఆర్, కరుణాపురం మీదుగా హైదరాబాద్ కు వెళ్లవలసివుంటుంది. అలాగే కరుణాపురం ఐనవోలు, పున్నేలు మీదుగా ఖమ్మంకు పోవాల్సి వుంటుంది. పరకాల, ములుగు మార్గాల నుండి హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ ప్రాంతాలకు వెళ్ళే వాహనాలు ఓ.ఆర్.ఆర్, కరుణాపురం మీదుగా హైదరాబాద్ కు వెళ్లవలసివుంటుంది. మరియు కరుణాపురం ఐనవోలు, పున్నేలు మీదుగా ఖమ్మం కు వెళ్లవలసి ఉంటుంది. వర్ధన్నపేట అపై మార్గాల నుండి హైదరాబాద్, కరీంనగర్, ములుగు, పర్కాల, భూపాలపల్లి వెళ్ళే వాహనాలు పున్నేలు క్రాస్ నుండి డైవర్షన్ తీసుకోని ఐనవోలు, కరుణాపురం ఓ. ఆర్. ఆర్ మీదుగా పోవాల్సి వుంటుంది. పైన సూచించిన మార్గాల మీదుగా వారి, వారి గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వుంటుంది. ముఖ్యంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో జరిగే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి బహిరంసభకు వచ్చే వాహనాలు క్రింద తెలిపిన మార్గా లమీదుగా రావల్సి వుంటుంది. హుజురాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలు చింతగట్టు వద్ద ఆర్ పైకి ఎక్కి ఉనికిచర్ల క్రాస్ రోడ్, వడ్డేపల్లి చర్చి రిజిస్ట్రేషన్ ఆఫీస్ తెలంగాణ జంక్షన్ వడ్డేపల్లి రోడ్ నుండి సర్క్యూట్ గెస్ట్ హౌస్ వద్ద ప్రజలను దింపి ఖాళీ వాహనాలను ఓల్డ్ బస్ డిపో వద్ద తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. హనుమకొండ ములుగు భూపాల్ పల్లి నుండి వచ్చే వాహనాలు పెద్దమ్మగడ్డ డైవర్షన్ నుండి కేయూసి జంక్షన్, 100 ఫీట్ల రోడ్ మీదుగా గోపాలపూర్ జంక్షన్ తిరుమల జంక్షన్ ఎక్సైజ్ కాలనీ ఐలాండ్ వద్ద దించి ఖాళీ వాహనాలను ఎక్సైజ్ కాలనీ 1 లో తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. నర్సంపేట వైపు నుండి వచ్చే వాహనాలు చింతల్ బ్రిడ్జ్ ఆర్టీఏ హంటర్ రోడ్ మీదుగా నీలిమా జంక్షన్ మరియు తెలంగాణ జంక్షన్ వద్ద దింపి తమ వాహనాలను సూచించిన ప్రదేశం లో పార్కింగ్ చేయాల్సి వుంటుంది. మామునూరు నుండి వచ్చే వాహనాలు ఆర్టీఏ జంక్షన్, ఉర్సు గుట్ట సీఎస్ఆర్ గార్డెన్స్ మీదుగా హంటర్ రోడ్ నీలిమా జంక్షన్ మరియు తెలంగాణ జంక్షన్ వద్ద వద్ద దించి ఖాళీ వాహనాలను విష్ణుప్రియ గార్డెన్స్ లో తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. ఘనుపూర్ ఆపై మార్గాల నుండి వచ్చే వాహనాలు ఓఆర్ఆర్ మీదుగా ఉనికిచర్ల ఎక్స్ రోడ్ వడ్డేపల్లి చర్చి ప్రశాంతినగర్ పార్క్ తెలంగాణ జంక్షన్ మీదుగా ఏ టుజెడ్ వద్ద దించి ఖాళీ వాహనాలను తెలంగాణ జంక్షన్ వద్ద తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. ఈ ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మీటింగ్ ముగిసే వరకు కొనసాగించబడతాయి. ఈ నెల 19 వ తారీకున సీఎం పర్యటన సందర్భంగా వరంగల్ ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ రద్దీ కారణంగా మళ్ళింపు మరియు అంక్షలు వున్నందున వాహనదారులు అవసరం వుంటే తప్ప తమ వాహనాలను రోడ్ పైకి తీసుకరావద్దని, మరీ ముఖ్యంగా బహిరంగ సభ జరిగే ఆర్ట్స్ కాలేజ్ పరిసరాల వద్ద కఠినమైన ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. అలాగే 19 వ తేదీన ట్రైసిటీస్ లోకి ఎటువంటి భారీ వాహనాలను ( రెడిమిక్స్ వాహనాలు, డీసీఎం లారీలను )అనుమతించబోమని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.

# మద్యం అమ్మకాల్లో నిబంధనలకు నీళ్లు...

**కొరవడిన పర్యవేక్షణ**
**కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు**
**సిండికేట్ గా మారిన వైన్స్ నిర్వాహకులు**
**అధిక ధరలకు మద్యం అమ్మకాలు**
**చోద్యం చూస్తున్న అధికారులు**

ఐనవోలు, నవంబర్18, ప్రభాతవార్త:
మండలంలో బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలను తుంగలో తొక్కి గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు వెలిశాయి. కిరాణా దుకాణం ముసుగులో యజమానులు అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ మందు బాబుల జేబులను లూటీ చేస్తూ లాభాలను అర్జిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసా గుతున్న బెల్ట్ షాపులపై సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో వీరి వ్యాపారం యదేచ్ఛంగా కొనసాగుతుంది. లైసె న్స్ కలిగిన వైన్స్ టెండర్ దారులు నిబంధనలకు లోబడి విక్రయించా ల్సిన మద్యాన్ని సిండికేట్ గా మారి గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వాహకు ల నుండి డిపాజిట్ రూపంలో కొం త డబ్బును వైన్స్ టెండర్ దారులు తీసుకొని మద్యం విక్రయాలకు అ నుమతులు ఇస్తున్నారనే ఆరోప ణలు ఉన్నాయి. అంతేకాకుండా ల క్షలు పెట్టి మద్యం షాపులను దక్కిం చుకున్న టెండర్ దారులు బెల్ట్ షా పులకు బాహాటంగా ఆటోల ద్వా రా మద్యాన్ని సరఫరా చేస్తూ లా భాలు గడిస్తున్నారు. ఇంత జరుగు తున్నా కూడా పట్టించుకోవాల్సి నఎక్సైజ్ శాఖ అధికారులు చోద్యం చూస్తుండడంతో ఈ దందా మూడు పువ్వు లు ఆరుకాయలుగా కొనసా గుతోంది. బెల్ట్ షాపులపై ఉన్నతాధి కారులు తూతూ మంత్రంగా నామ మాత్రపు దాడులు నిర్వహిస్తున్నా రన్న ఆరోపణలు ఉన్నాయి. సంబం ధిత శాఖ అధికారులు మామూళ్ల మత్తుకే పరిమితమవు తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యాపారంలో పగలు, రాత్రి ఏ సమ యంలోనైనా మందు దొరుకుతుం డటంతో మందుబాబులకు వరంగా మారింది. మద్యం దుకాణాల్లో విస్కీ, బ్రాండి ఒక క్వాటర్‌పై ఎం ఆర్‌పీ ధర కంటే రూ. 40నుంచి రూ. 50మేర, ఒక బీర్ కు రూ 50 నుండి 60ల వరకు అదనంగా అమ్మి లాభాలు సొమ్ము చేసు కుంటున్నారు. లైసెన్సు దుకాణాల్లో మద్యం అమ్మకాలు చేయాల్సి ఉం డగా, వచ్చిన స్టాక్ వచ్చినట్టే బెల్టు షాపులకు కొంత మంది యాజమా నులు బాహాటంగానే తరలిస్తున్నా రు. ఇంత జరుగుతున్నా కూడా దా డులు చేయాల్సి న అధికారులు దు కాణాల వైపు కన్నెత్తి చూసింది లే దు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి బెల్ట్ షాపులను కట్టడి చే సి, చేతివాటం ప్రదర్శించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరు తున్నారు.


# పట్టణ సుందరీకరణే ధ్యేయం

నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త



పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దమే ప్రధాన ద్యేయమని ఇందుకోసం రూపాయలు 42 కోట్ల అభివృద్ధి నిధులతో పనులు ప్రారంభిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని తొమ్మిది వార్డులలో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో అంతర్గత రోడ్లు మురికి కాల్వలు, కల్వార్టులు, నూతన నిర్మాణం కోసం 14వ ఆర్థిక సంఘం నుంచి నాలుగున్నర కోట్ల నిధులు, టియూఎఫ్ఐడిసి నుంచి రూ. 25 కోట్లు వెచ్చించి పట్టణమంతా సుందరీకరణ చేస్తున్నామని అన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అదికారులకు సూచించారు. గత ఐదు సంవత్సరాలలో నిధుల కొరతతో పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని మురికి కాల్వలు, రోడ్లు శిథిలమయ్యాయని అన్నారు. ప్రజలకు రవాణా సౌకర్యంతో పాటు మురికి నీరు ఎక్కడికక్కడే పేరుకుపోయి పట్టణమంతా దుర్గందంతో మునిగిపోయిందన్నారు. రాభోయే రోజుల్లో పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు శుభ్రంగా ఉంటాయని, శుద్ధి చేసిన మంచినీటిని నిత్యం ప్రజలకు అందించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 15, 4, 6, 8, 9, 18, 19, 20, 24 డివిజన్లలో పనులకు శ్రీకారం చుట్టామన్నారు. వీటితో పాటు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్‌తో ఆరవ డివిజన్‌లో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, మున్సిపల్ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, స్థానిక సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి ఆయా వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త



## న్యాయవాది మృతి పట్ల సంతాపం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది అంబటి వెంకటి సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సా రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మెన్ బెత్తపు లక్ష్మణ్‌లు సంతాపం తెలిపి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. న్యాయవాది అంబటి వెంకటి మృతి చెందడం చాలా బాధకరమని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, తన కుటుంబానికి భగవంతులు ధైర్యం కల్పించాలని కోరుతున్నామన్నారు.

## శ్రీవారి ఆదాయం రూ. 73వేలు

కోరుట్ల, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో హుండీలను దేవాదాయ శాఖ అధికారులు, గ్రామ పెద్దలుల, భక్తుల సమక్షంలో సోమవారం చేపట్టారు. ఈ లెక్కింపు ద్వారా శ్రీవారి ఆదాయం రూ. 73వేల 365 నగదు, 2గ్రాముల 300మిల్లీల మిశ్రమ బంగారం, 80గ్రాముల మిశ్రమ వెండి ఆలయానికి ఆదాయంగా సమకూర్చినట్లు ఆలయ ఈఓ వి క్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ డివిజన్ ఇన్స్‌పెక్టర్ రాజమౌళి, ఈఓ విక్రమ్, అర్చకులు వెంకటరమణ, నిర్వాహకులు కటుకం రాజేశం, ద్యాగ రాజరెడ్డి, పోతుగంటి రాజేశంగౌడ్, పిట్టల రమేష్, మాజీ సర్పంచ్ తోట లింగారెడ్డి, బర్కం గంగలక్ష్మీనర్సయ్య, విఠల్‌రవీందర్‌రెడ్డి, సిబ్బంది నర్సయ్య, రాజేందర్, గంగాధర్, శివకేశవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ చెక్కుల పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ చెక్కులను కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణానికి చెందిన 189మంది లబ్దిదారులకు రూ. కోటి 89లక్షల 20వేల విలువ గల కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిన పశువైద్య కేంద్రం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలోని గ్రామీణ పశువైద్య కేంద్రం (ఆర్ఎల్యు) మందుబాబులకు అడ్డాగా మారింది. ఈ పశువైద్య కేంద్రం నుండి అంబారిపేట, కొండాపూర్, జగదేవ్‌పేట్ గ్రామాలకు పశు వైద్య సేవలు అందుతాయి. కాగా ఈ పశువైద్య కేంద్రం రోజు రాత్రి పూట మందు బాటులకు అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. దీన్ని ఆనుకొని పక్కనే అసంపూర్తి నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ కేంద్ర భవనం సైతం మందు బాబులకు, పోకిరిలకు అడ్డాలుగా మారాయి. ప్రతిరోజు రాత్రి ఆకతాయిలు మద్యం సేవించి సీసాలను అక్కడే పడేసి వెళ్లిపోతుండగా, పశువైద్య కేంద్రం గేటు తెరవగానే ఖాళీ మద్యం సీసాలు దర్శనమిస్తాయని, వాటన్నింటినీ తొలగించి శుభ్రం చేసి వైద్య సేవలు ప్రారంభించాల్సి వస్తుందని పశువైద్య కేంద్రం ఆఫీస్ సబార్డినేట్ నవీన్ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి రాత్రి పూట పశువైద్య కేంద్రం ఆవరణలో విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ, పశు వైద్య సిబ్బందికి స్థానికులకు ఇబ్బంది కలిగిస్తున్న ఆకతాయి పోకిరిలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్బంగా ఆటల పోటీలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలోని దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దిగువ తెలిపిన ఆటల పోటీలను స్వామి వివేకానంద మిని స్టేడియం జగిత్యాల నందు నిర్వహించబడునని మహిళ, పిల్లల, వికలాంగుల, వయోవృద్దుల శాఖ జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్, సోమవారం ప్రకటనలు తెలిపారు. 10 నుండి 17 సంవత్సరాల లోపు వయస్సు వరకు అందులకు పరుగు పందెం 50 మీటర్లు, షాట్‌ఫుట్, చెస్ పోటీలు 10 నుండి 17 సంవత్సరాల లోపు వయస్సు వరకు, బదిరులకు పరుగు పందెం 100మీటర్లు అండ్ షాట్ ఫుట్ , కార్యం బోర్డు 10 నుండి 17 సంవత్సరాలు, శారీరక వికలాం గులకు మూడు చక్రాల సైకిల్‌తో పరుగు పందెం, షాట్‌ఫుట్, క్యారం బోర్డు పోటీలు 10 నుండి 17 సంవత్సరాలు, మానసిక వికాలం గులకు పరుగు పందెం 100 మీటర్లు



షాట్‌ఫుట్, క్యారం బోర్డు 10 నుండి 17 సంవత్సరాలు, 18 నుండి 54 సంవత్సరాలో లోపు వయస్సు వరకు అందులకు పరుగు పందెం 100 మీటర్లు ఫుట్, చెస్ పోటీలు, బదిరులకు పరుగుపందెం 200 మీటర్లు, షాట్‌ఫుట్, క్యారం బోర్డు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్‌తో పరుగు పందెం, షాట్ ఫుట్, క్యారం బోర్డు పోటీలు, మానసిక వికలాంగులకు పరుగు పందెం 200 మీటర్లు, షాట్‌ఫుట్, క్యారం బోర్డు 18 నుండి 54 సంవత్సరాల లోపు వయస్సు వరకు. కావున పై తెలిపిన ఈ ఆటల పోటీలు ఉదయం 9 గంటలకు స్వామి వివేకానంద మినీ స్టేడియం జగిత్యాల నందు ప్రారంభమగును. ఆసక్తి గల దివ్యాంగులు అందరు హాజరై విజయవంతం చేసి పాల్గొనవలసిందిగా కోరడమైంది. నోట్ ఆధార్ కార్డు, అండ్ సదరం సర్టిఫికేట్స్, పుట్టిన తేది గురించి తనిఖీ చేయడం జరుగుతుంది.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం పరువు గ్రామాలలో సోమవారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే తూకం వేయాలని అధికారులను సూచించారు. తప్ప తాలు లేకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాటి పత్తర్లు మంచినీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. జగిత్యాల గ్రామీణ మండలంలోని అంతర్గామ , నర్సింగాపూర్, అంబారిపేట్, ధరూర్ ఐకెపి సెంటర్లను తనిఖీ చేశారు.

## పలు కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని పలు కుటుంబాలను సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గొల్లపల్లి మండలం గోవిందుపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కారోబార్ సైండ్ల దామోదర్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన రేశవేని లస్మయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట మాజీ జెడ్పిటిసి గొస్కుల జలేందర్, మాజీ వైస్ ఎంపిపి ఆవుల సత్యం, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## పొలాస పౌలస్తీశ్వరాలయంలో అదనపు కలెక్టర్ ప్రత్యేక పూజలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసలో పౌలస్తీశ్వరాలయంలో కార్తీక మాసవి పురస్కరించుకొని మహాదేవునికి దర్శించి శివునికి పాలాబి షేకం చేసిన అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించి మహా ఆశీర్వాదం అందజేశారు.

## రాధాస్వామి సత్సంగ భవనంలో భగవదాముశ సంబూతులు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని రాధాస్వామి సత్సంగ భవనంలో భగవదాముశ సంబూ తులు, ఆత్మజ్ఞానులు, శ్రీశ్రీశ్రీ పరమ దయాల్ పండిట్ ఫకీర్‌చంద్ జి మహారాజుల వారి 138వ పావన జన్మదినం, పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా రాధాస్వామి సత్సంగ భవనంలో సత్సంగ సమావేశం ఏర్పాటు చేయడమైంది. బాచుపల్లి రాధాస్వామి ఆశ్రమ పీఠాధిపతి, కృష్ణయ్య మహారాజు, జయశ్రీ మాతాజీ, అమెరికా నుండి ఆన్‌లైన్‌లో వారి సందేశం భక్తులకు వినిపించారు. గంగాధర్ మహారాజు, రామకృష్ణ ఆచార్య, సత్యసాయి దేవాలయ కన్వీనర్, బట్టు రాజేందర్, భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. 500 మంది భక్తులకు మహా అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో రాధాస్వామి సత్సంగ అధ్యక్షులు ఎన్నాకుల సత్తయ్య, ఎన్నాకుల నారాయణ, ఎన్నాకుల శంకరయ్య, ఎన్నాకుల అశోక్, ఎన్నాకుల రాజేశం, శ్రీవాత్సవ రమాపతి, మాతలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## కొమ్మ కొమ్మకో పిట్ట గూడు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ప్రతి జీవి వర్షాకాలం, ఎండాకాలం, చలికాలంలో తలదాచుకోవడానికి గూడు నిర్మించుకోవడం అలవాటు. మనుషులైతే ఇంటిని నిర్మించుకోవడం పక్షులయితే గూడును నిర్మించుకోవడం అలవాటు. వర్షాకాలంలో గుడ్లు, పిల్లలు తడవకుండా ఉండేందుకు గూడును ఏర్పాటు చేసుకుంటాయి. ఒకే చెట్టుకు వందల గూళ్లు కట్టుకున్న అరుదైన దృశ్యం గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామం పెద్దమ్మ గుడి వద్ద ఈత చెట్టుకు కనిపించింది. ప్రతి కొమ్మకు ఒకటి రెండు గుళ్లు పెట్టుకున్న దృశ్యం దారి వెంట వచ్చిపోయేవారికి అందంగా కనిపిస్తుంది. ఇంత అందమైన దృశ్యం పలువురిని ఆకర్షిస్తుంది. దారి వెంట వచ్చి పోయేవారు అందమైన దృశ్యాన్ని చూసి మరి వెళుతున్నారు. పక్షులు గడ్డిపోచనలను ఒక్కొక్క గడ్డి పోచ తీసుకొస్తూ కొన్ని రోజుల పాటు నిర్మాణం చేసుకుంటుంది. వర్షాకాలంలో గుడ్లు, పిల్లలు, తడకుండా ఉండేందుకు వివిధ కాలాల్లో వాటి సంరక్షణ కోసం ఈ యొక్క పిట్టగూడును ఉపయోగించుకుంటుంది. వాటికి ఎలాంటి శిక్షణ లేకున్నా పిట్టగూడు కట్టుకోవడం ఒక పక్షికే సాధ్యమని పలువురు అంటున్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మేడిపల్లి మండలం వెంకట్రావుపేటకి చెందిన చిన్నమ్మకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 22 వేలు విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు నాచుపల్లి రెడ్డి, ప్రవీణ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా శక్తి వారోత్సవాల కార్యక్రమం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండల కేంద్రంలో జగిత్యాల రూరల్, అర్బన్ మండల మహిళా సమాఖ్యల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరు మండలంలో మహిళా శక్తి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న బ్యాంక్ లింకేజి రుణ భీమా ప్రమాద భీమా వడ్డీలేని రుణాలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు యునిఫాంలు తయారీ చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటు కొత్త సంఘాల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించి ముఖ్యమంత్రి అన్ని జిల్లాల జిల్లా సమాఖ్యలకు స్థలం, 5 కోట్ల రూపాయలు మంజూరి చేసినందుకు ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాబిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. మహిళలు ఒకరినొకరు పసుపు కుంకుమలు పెట్టుకొని ఆట పాటలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపియం వెంకటేష్, ఎపియం వి. గంగాధర్, సిసిలు రవీంధర్, మరియా శ్రీనివాస్, విద్య సాగర్, రూరల్ మండల అధ్యక్షురాలు మారు సత్తవ్వ, అర్బన్ మండల అధ్యక్షురాలు దేశవేని గంగాభవాని, రెండు మండల సమాఖ్యల కార్యదర్శిలు శ్రీలత, జమున, సభ్యులు సునీతలత, అన్ని గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు సిబ్బంది పద్మఅశోక్ తదితరులు హాజరయ్యారు.



# పత్తి రైతులకు ఇబ్బందులు కలగానీయవద్దు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-తేమ శాతం ప్రకారమే మద్దతు ధర**

సుల్తానాబాద్ ప్రభాతవార్త : పత్తి రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మండలంలోని వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి జిన్నింగ్ మిల్లులకు వచ్చే నాణ్యమైన పత్తిని తేమశాతం ప్రకారము మద్దతు ధర పై కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిన్నింగ్ మిల్లులో పత్తి రైతులు తమ యొక్క పత్తిని సిసిఐ కు అమ్ముకునే విధానంలో కంప్యూటర్ సాఫ్ట్వేర్, జిన్నింగ్ ప్రాసెస్, జిన్నింగ్ మిల్లులో గల పత్తి స్టాక్స్ విచారించి తెలుసుకున్నారు. రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, జిన్నింగ్ మిల్లులో మంచినీరు, టాయిలెట్లు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని కలెక్టర్ తెలిపారు. పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కలవకుండా వేర్వేరుగా తీసుకొని రావాలని కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మనోహర్, సిసిఐ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## బీజేపీ మెట్‌పల్లి పట్టణ కార్యవర్గ సమావేశం

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



మెట్ పల్లి పట్టణంలోని బిజెపి ఆఫీసులో బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉప అధ్యక్షులు , మెట్ పల్లి సభ్యత్వ ఇంచార్జ్ రుద్ర శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్యత్వం ని విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, కోరుట్ల నియోజకవర్గంలో మెట్పల్లి పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో అత్యధికంగా 7000 ల పైచిలుకు సభ్యత్వం జరిగాయని అందుకు పట్టణ బిజెపి శాఖకు మరియు పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ అభినందనలు తెలియజేశారు. అలాగే రానున్న సంస్థ గత ఎన్నికలలో ఇలాగే కష్టపడుతూ మున్సిపల్ ను కైవసం చేసుకొని బిజెపి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు బొడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా రాష్ట్ర బీజేవైయం కార్యవర్గ సభ్యులు దొని కెల న నవీన్, జిల్లా బీజేవైయం అధికార ప్రతినిధి బొడ్ల నరేష్, దేవరాజు సత్యనారాయణ ,పట్టణ ఉపాధ్యక్షులు బోడ్ల నగేష్, మద్దెల లావణ్య, కలికోట శ్రీకాంత్, సుంకే అశోక్, పుల్ల సౌజన్య, రజిని రాజయ్య కలాలి రాజారెడ్డి లింగేశ్వర్. శ్రీనివాస్. లక్ష్మణ్ సత్యనారాయణ గౌడ్, జూంగోని అనిల్, బాతు భాస్కర్, మర్రి నందకిశోర్, అరిగేలా రాకేష్, సాయి ప్రసాద్, రాజయ్య, రజిని తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జ్యోతీదేవి సేవలు మరువలేనివి

**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతీదేవి కాంగ్రెస్ పార్టీకి, నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివి అని,ఆమె మృతి పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఇటీవల మృతి చెందిన జ్యోతీదేవి చిత్ర పటానికి పట్టణంలోని ఆమె నివాసంలో సోమవారం నర్సింగరావు,ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి లు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారులు కొమిరెడ్డి కరం, కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లను పరామర్శించారు.వీరి వెంట నాయకులు ఆకుల లింగారెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, అల్లూరి మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ను నిర్వహించనున్నట్లు ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గూడ ఎలిసె శాంత భూషన్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతి అవరణంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు క్యాంపు ఏర్పాటు జరుగుతున్నదని, గ్రామస్తులు, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవలని ఆయన కోరారు. క్యాంపు అనతరం కరీంనగర్ లోని రెకుర్తి లో ఉచితం గా కంటీ అపరేషన్ చేయించుకునే వారు అదార్ కార్డు, రెషన్ కార్డు వెంట తెచ్చుకోవలని పేర్కోన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు శిబిరంలో పాల్గొని విజయవతం చేయించాలన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ భోనగిరి భూమేష్ , ట్రెజరర్ మార బుచ్చన్న తదితరులు పాల్గోన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జువ్వాడి

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని రాఘవపేట ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా తూకంలో ఎలాంటి అవకతవకలకు పాల్ప దకూడదని అలా పాల్పడితే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు ఉంటాయని జువ్వాడి కృష్ణారావు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి అంతడుపుల పుష్పలత నర్సయ్య మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## కొత్తపేట గ్రామంలో జెఎంఆర్ ట్రస్ట్ యువ నాయకుడు ఉత్సవ విగ్రహాల భావకరణ

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించబడిన,శివభక్త మార్కండేయ స్వామి దేవాలయ ఉత్సవ విగ్రహాల కొరకు పద్మశాలి సంఘం జెఎంఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సామాజిక సేవకుడు యువ నాయకుడు ,జీరెడ్డి అనూష మహేందర్‌రెడ్డి దంపతులు శివపార్వతులు,మార్కండేయ ఉత్సవ విగ్రహాలను శివభక్త మార్కండేయ ఆలయ సభ్యులకు బహుకరించడం జరిగింది.

## బడుగు బలహీనవర్గాల నాయకుడు సుజీత్‌రావు

**కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా**

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేసే నాయకుడు టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు అని ఆయనను నమ్మిన వారిని ఉన్నత స్థానాల్లో ఉంచుతాడని కాంగ్రెస్ పార్టీ మాజీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎందరో ఆశించినప్పటికి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన కూన గోవర్ధన్ కు కేటాయించి మున్నూరు కాపు (బీసీ) వర్గానికి న్యాయం చేసాడన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేయిస్తూ నియోజకవర్గం పై తనదైన స్థాయిలో చెరగని ముద్ర వేసుకుంటున్నాడని నియోజకవర్గ అభివృద్ధి ఆయనతోనే సాధ్యం అన్నారు.త్వరలోనే సుజీత్ రావు సారథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ముస్లిం కమ్యూనిటీ కి చెందిన షాదిఖాన, ఉర్దూ మీడియం పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని తెలిపారు.

## మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

**ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు నురుగు శ్రీనివాస్**

గొల్లపల్లి,ప్రభాతవార్త : రానున్న రోజుల్లో ఎమ్మార్పిఎస్‌ను బలోపేతం చేసి మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి సిద్ధం కావాలని ఎమ్మార్పిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నురుగు శ్రీనివాస్,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం పిలుపునిచ్చారు.ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల ఇంచార్జీ ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు ముల్కాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నూతనంగా నియమితులైన మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షునిగా చెవులమద్ది రమేష్,ఉపాధ్యాక్షులు మేక స్వామి,ప్రధాన కార్యదర్శి చిర్ర లచ్చయ్య,కార్యదర్శిగా తూర్పటి అంజి, కోశాధికారిగా మరంపల్లి మల్లయ్య,ప్రచార కార్యదర్శిగా కొలకని తిరుపతి,సంయుక్త కార్యదర్శి బెక్కం గంగారాం,కార్యవర్గ సభ్యులు రెడ్డపాక లింగయ్య,అద్దూరి అనుమండ్లు నియమించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెవులమద్ది హనుమండ్లు,ఎమ్మార్పిఎస్ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ చిర్ర లక్ష్మణ్,మాజీ సర్పంచ్ చిర్ర గంగాదర్,ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ఒరగంటి జాను తదితరులు పాల్గొన్నారు.



# వస్త్ర పరిశ్రమ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**– టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణంలోని వస్త్ర పరిశ్రమ భాగాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ భవనంలో నిర్వహించిన సమావేశంలో జిందం చక్రపాణి మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమకు 350 కోట్లు బడ్జెట్లో పెట్టిన సందర్భంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయ అవకాశాలు లేక 20 మంది నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందన్నారు. ఆకలి చావులు లేకుండా శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. రెండు చీరాల ఆర్డర్లను సిరిసిల్ల నేత కార్మికులకు అందించాలని అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ చేనేత జౌళి శాఖకు అందించాలని



అప్పటి మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఇవ్వాలని కలెక్టర్ కు వినితిపత్రం అందించడం జరిగిందన్నారు. యారండి పోను సిరిసిల్ల కేంద్రంలో ఏర్పాటు చేసి ఆటో కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. వేములవాడ కేంద్రం లో ఏర్పాటు చేయడంతో కార్మికులకు ఆర్థిక భారం పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, దారుణం లక్ష్మీనారాయణ, గూడూరి ప్రవీణ్, మ్యాన రవి, బొల్లి రామ్మోహన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గీత కార్మిక కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలి

మానకొండూర్, ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మిక కుటుంబానికి రూ. పదిలక్షల ఎక్స్ గ్రేసీయా తక్షణమే ప్రభుత్వం అందించాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని వచ్చునూరు గ్రామానికి చెందిన ముడగోని కనకయ్య గౌడ్ అనే గీత కార్మికుడు ఇటీవల తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అంజి గౌడ్ మాట్లాడుతూ.. గీత కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కింద బీసీ కార్పొరేషన్ నుండి రూ.25000 నగదును అందజేయాలని డిమాండ్ చేశారు. తాడిచెట్టు ప్రమాదాలు తగ్గాలంటే ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం కిట్లు అతి త్వరగా గీత కార్మికులందరికీ అందజేసి వృత్తి ప్రమాదాలు నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, కుటుంబానికి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడగోని బుచ్చయ్య గౌడ్ , సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని వీరస్వామి గౌడ్ , మార్త్యూరు శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లర్ల కొమురయ్య గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి పేరుమాండ్ల సదానందం గౌడ్, మండల అధ్యక్షులు నేరెళ్ల శంకర్ గౌడ్, ప్రభాకర్,మానకొండూర్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రావల తిరుపతి గౌడ్ ,ఇల్లంతకుంట మండల అధ్యక్షులు జితేందర్ గౌడ్ , కెళ్ళేడు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొమ్మ సతీష్ గౌడ్ , గ్రామ శాఖ యువత అధ్యక్షులు ఎరుకొండ అన్వేష్ గౌడ్ , గౌడ సంఘం నాయకులు పంజాల సదయ్య గౌడ్, ముడగోని సతీష్ గౌడ్, స్థానిక గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలకు పార్టీ క్యాడర్‌ను బలోపేతానికి శ్రీనుబాబు ప్రత్యేక దృష్టి

**- గ్రామాల వారిగా కసరత్తు**

**- క్షేత్రస్థాయిలో పర్యటిస్తు సమస్యలు తెలుసుకుంటున్న వైనం**

మంథని – ప్రభాతవార్త



త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యరు ్ధలు ఘన విజయం సాధించే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఎన్నికల కదనరంగానికి సిద్దపడేలా ఐటీ మం త్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నాడు. దీనిలో భాగంగా నియోజకర్గంలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ కాంగ్రెస్ పారీ ్ట బలోపేతానికి కృషిచేస్తున్నారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నముక అయిన ఎన్ఎస్‌యుఐ, యువజన కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ప్రోత్స హిస్తూ పారీ ్ట కార్యాక్రమాలను క్షేత్రస్తాయిలో నిర్వహిస్తూ అదేవిదంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్‌బాబు చేస్తున్న అభివృద్ది పనులను ప్రజలకు చేరవేసేలా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ క్యాడర్‌ను సిద్దం చేశారు. స్థానిక ఎన్నికల్లో భాగంగా సర్పంచ్‌పదవులకు పోటీ ఎక్కువ ఉన్నందున ఇప్పటి నుండే రిజర్వేషన్లకు అనుకూలంగా ఎక్కడ ఎవరు ఉంటే బాగుంటుంది. ఎవరికి విజయావకాశాలు ఉంటాయని అనే దానిపైన శ్రీనుబాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఒక పక్క పార్టీ కార్యక్రమాలు నిర్విహించుకుంటునే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచ్‌నుండి మొదలుకొని ఎంపిటిసిలు, జడ్పీటీసీలు అన్ని కాంగ్రెస్ అభ్యర్థులు కైవసంచేసుకునేలా పార్టీ క్యాడర్‌ను ఉత్తేజ పరుస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 11నెలల్లో రాష్ట్ర ఐటీమంత్రి శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గంలో చేసిన అభివృద్ది పనులతో పాటు తీసుకవచ్చిన నిదులు చేపట్టబోయే పనుల గురించి ప్రజలకు వివరించే విధంగా కార్యకర్తలకు తగిన విధంగా సూచనలు ఇచ్చారు. అదేవిధంగా మండలాల వారిగా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ కార్యకర ్తలతో సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో ఉన్న విభేదాలను పోగొట్టుతూ అందరిని ఏకతాటిపైకి తీసుకవచ్చే విధంగా శ్రీనుబాబు కృషిచేస్తున్నారు. గత పదిసంవత్సరాల నుండి మంథని నియోజకవర్గం ఏవిదంగ ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏవిదంగా అభివృద్ది జరిగిందో ప్రజలకు వివరించాలని క్యాడర్‌కు సూచనలు చేస్తున్నారు. అదేవిధంగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ మంత్రి శ్రీధర్‌బాబు ప్రభుత్వంలో కీలక భాధ్యతల్లో ఉండి రాలేని పరిస్థితుల్లో ప్రజలకు ఏలాంటి లోటు ఏర్పడకుండా శ్రీనుబాబు నియోజవర్గంలోని అన్ని గ్రామాలకు వెలుతూ కార్యకర్తలకు, ప్రజలకు భరోసాగా నిలుస్తున్నాడు. అదేవిధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీనుబాబు దృష్టికి తీసుకవచ్చిన వెంటనే వాటిని అక్కడికక్కడే పరిష్కారం చేస్తూ మరికొన్ని సమస్యలను మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిషా ్కరం చేస్తున్నారు. స్థానిక ఎన్నికలు మరో రెండు నెలల్లో జరుగనుండటంతో మంథని నియోజకవర్గ ంలో కాంగ్రెస్ శ్రేణులను ఎన్నికల యుద్దానికి సిద్దం చేస్తు అందరికి భరోసాగా శ్రీనుబాబు నిలుస్తున్నాడు. శ్రీనుబాబు ఇస్తున్న ధైర్యం, భరోసాతో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేస్తూ ప్రజల మద్యలో ఉంటున్నారు.

**నియోజకవర్గానికి త్వరలో 3500ఇందిరమ్మ ఇండ్లు**

పాలకుర్తి, నవంబరు 18 ప్రభాతవార్త :

పాలకుర్తి నియోజకవర్గానికి త్వరలో 3500ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నట్లు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవ సభను నేడు (మంగళవారం) ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ సుబేదారిలో జరిగే బహిరంగ సభ విజయవంతం చేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.




# గోరుముద్ద కార్యక్రమం ప్రారంభం

ఎల్లారెడ్డిపేట,నవంబర్ 18,ప్రభాతవార్త:



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి కి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కొండా ఆంజనేయులు గౌడ్ ఆర్థిక సహాయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచర్ల గొల్లపల్లి లోని పదవ తరగతి విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా అల్పాహారంలో ఇస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రతి సంవత్స రము డాక్టర్ ఆంజనేయులు పదవ తరగతి విద్యార్థులకు గోరుముద్దను అందిస్తూ వస్తున్నారు. ఈ విద్యా సంవత్స రం 10వ తరగతిలో విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ బృందము, తల్లిదండ్రులు,డాక్టర్ ఆంజనేయులు గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీపాక మురళీధర్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్ష ప్రశాంతం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాల్లో సోమవారం గ్రూప్ 3 పరీక్షను జరిగిందన్నారు 7062 మందికి గాను 3757 మంది హాజరు కాగా, 3305 మంది గైర్హాజరు అయ్యారు... పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగింది అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ భాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# వరి కొయ్యలను తగలపెట్టవద్దు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక ప్రమాదాలు సంభవించడమే



కాకుండా ఆస్తి, ప్రాణ నష్టంతో పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని, వరి కొయ్యకాల్లకు నిప్పుపెడితే భూమి సారాన్ని కోల్పోవడంతో పాటు దిగుబడి తగ్గుందని మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఏఈవో రవళి లు అన్నారు. సోమవారం పంటల నమోదు పరిశీలనలో భాగంగా మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఏఈవో రవళి లు రైతులతో మాట్లాడుతూ... వరి కొయ్యకాల్లను కాలబెడితే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని, పొలాన్ని కలియదున్నితేనే పంటకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. వరి కొయ్యలను నిప్పు పెట్టడం వల్ల గాలి, నేల కలుషితమవుతుందని, పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు మరణిస్తాయని, వరి కొయ్యలను పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుందని, ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుందని, దున్నే ముందు తప్పనిసరిగా సింగిల్ సూపర్ ఫాస్పెట్ చల్లితే వరి కొయ్యలు, గడ్డి మొక్కలు తొందరగా కుళ్ళిపోతాయని, మురిగిన కొయ్యలు ఎరువుగా మారడంతో దిగుబడి పెరుగుతుందని, తద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చని రైతులకు సూచించారు. వరి కొయ్యలను కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుందని, ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందని, దిగుబడి పోతుందని, భూమికి పీచు పదార్థాంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయని, పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయని తెలిపారు.

# సీఎం రాకకు ముమ్మర ఏర్పాట్లు.. వేములవాడలో వేగంగా సిద్ధమవుతున్న సభా ప్రాంగణం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు వేములవాడ పట్టణంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 20 వ తేదీన బుధవారం ఉదయం 09.15 గంటలకు జిల్లా పర్యటన మొదలై, మధ్యాహ్నం 01.40 గంటల వరకు (తాత్కాలిక పర్యటన వివరాలు) కొనసాగనుంది. సోమవారం సమకృత కార్యాలయంలో సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దర్శనం చేసుకున్న అనంతరం ఆలయంలోని కార్యాలయంలో అభివృద్ధి పనులు ఇతర అంశాలపై అధికారులతో చరించనున్నారు తెలిపారు.వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో సభా ప్రాంగణం వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సాయంత్రం లోగా హెలీప్యాడ్ సిద్ధం చేయాలని ఆర్ బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. షామియానా, బారికేడింగ్ చేసి భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు సమకూర్చాలని, ఒక్కో గ్యాలరీలో మానిటరింగ్ చేసేందుకు ఒక మండల స్థాయి అధికారి ఉంటారని పేర్కొన్నారు. బహిరంగ సభ కోసం బస్సులను సమకూర్చాలని సూచించారు. వీఐపీ, డయాస్, డ్యూటీ, రిసెప్షన్, మీడియా, తదితర పాస్ లను సిద్ధం చేయాలని ఆదేశించారు. గెస్ట్ హౌస్ లో సదుపాయాలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శన ఏర్పాట్లను, భోజన వసతి, ఇతర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసే ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అంబులెన్స్, బ్లడ్, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా చూడాలన్నారు.

**గ్రూప్ 3 పరీక్ష ప్రశాంతం** సిరిసిల్ల టౌన్ ప్రభాత వా ర్తరాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాల్లో సోమవారం గ్రూప్ 3 పరీక్షను జరిగిందన్నారు 7062 మందికి గాను 3757 మంది హాజరు కాగా, 3305 మంది గైర్హాజరు అయ్యారు... పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగింది అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ భాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు



# తెలంగాణ సాంస్కృతిక సారధిగా గుమ్మడి వెన్నెల నియామకం హర్షనీయం..

## జేడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధిగా ప్రజా గాయకుడు, స్వర్గీయ గద్దర్ కుమార్తె గుమ్మడి వెన్నెలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించడాన్ని స్వాగతిస్తున్నామని, జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమానికి ఊపిరి పోసేందుకు కళాకారులు, కవులు, గాయకుల ఆటపాటలతో తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచేందుకు కళాకారులందరిని తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములుగా చేసి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత కళాకారులకు టిఆర్ఎస్ ప్రభుత్వం సాంస్కృతిక విభాగంలో సుమారు 550 మందిని నియమించిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులకు ఉద్యోగ భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, కొత్తగా ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాంస్కృతిక కళాకారులకు ఉద్యోగ భద్రత కల్పించి, సర్వీస్ బుక్కును ఇచ్చి వారందరిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర్హులైన ఎంతో మంది కళాకారులకు ఉద్యోగ ఎంపిక సమయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, వారందరి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల ఉద్యోగ నియామక నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. నూతన సారధి చైర్మన్ గా నియామకమైన గుమ్మడి వెన్నెలను అభినందిస్తూ, కళాకారులందరికి న్యాయం చేయాలని, సిఎం రేవంత్ రెడ్డిని ఈ సందర్భంగా వాసు వడ్లూరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు సంద్యేల వెంకన్న, బిసి మండల అధ్యక్షులు ఏనూరి అశోక్, మారముళ్ళ కిరణ్, గరివేన శ్రీకాంత్ ముదిరాజ్, కుక్కముడి రాజేష్ కుమార్ పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఎంఎస్‌పి కో ఆర్డినేటర్‌గా ఇంజం వెంకటస్వామి నియామకం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సారద్యంలో మాదిగ మహాజన సోషలిస్టు (ఎంఎస్‌పి) తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామానికి చెందిన సీనియర్ ఎమ్మార్పిఎస్ నేత ఇంజం వెంకటస్వామిని నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉత్తర్వులు జారీ చేసారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి దాని అనుబంధ సంస్థలకు సంస్థాగతంగా నూతన నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో సీనియర్ నాయకుడు ప్రజాసంబదాలు కల్గిన నాయకుడు వెంకటస్వామిని ఎంఎస్‌పి కో ఆర్డినేటర్‌గా నియమించడం జరిగిందని మందకృష్ణ మాదిగ తన లేఖలో వివరించారు. గత రెండున్నర దశాబ్దాలకు పైగా ఎమ్మార్పిఎస్ ఉద్యమంలో కరీంనగర్ జిల్లా కేం ద్రంగా అనేక బాధ్యతలు చేపట్టి నిబద్దతతో జాతి కోసం, సమాజం కోసం వెంకటస్వామి చేసిన సేవలను గుర్తించి, ఉద్యమ అవసరాల కోసం రాష్ట్ర బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్‌పిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ఎంఎస్‌పి కో ఆర్డినేటర్‌గా నియామకం చేయడం జరిగిందని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని, ముందుకు సాగుతారని, మందకృష్ణ మాదిగ తన లేఖలో వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యతలు అప్పగించిన మందకృష్ణ మాదిగకు ఇంజం వెంకటస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వెంకటస్వామిని ఎంఎస్‌పి రాష్ట్ర కో ఆర్డినేటర్ నియామకం పట్ల కరీంనగర్ జిల్లాలో ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి నేతలు సర్వత్ర హర్షం వ్యక్తం చేసారు. అనంతరం వెంకటస్వామిని జిల్లాకు చెందిన పలువురు ఎమ్మార్పిఎస్ నేతలు, పట్టణ ప్రముఖులు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.



# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్బంగా ఆటల పోటీలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలోని దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దిగువ తెలిపిన ఆటల పోటీలను స్వామి వివేకానంద మిని స్టేడియం జగిత్యాల నందు నిర్వహించబడునని మహిళ, పిల్లల,వికలాంగుల,వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్,సోమవారం ప్రకటనలు తెలిపారు.10 నుండి 17 సంవత్సరాల లోపు వయస్సు వరకు అందులకు పరుగు పందెం 50 మీటర్లు ,షాట్‌ఫుట్,చెస్ పోటీలు 10 నుండి 17 సంవత్సరాల లోపు వయస్సు వరకు,బదిరులకు పరుగు పందెం 100మీటర్లు అండ్ షాట్ ఫుట్ ,కార్యం బోర్డు 10 నుండి 17 సంవత్సరాలు,శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్‌తో పరుగు పందెం,షాట్‌ఫుట్,క్యారం బోర్డు పోటీలు 10 నుండి 17 సంవత్సరాలు,మానసిక వికాలంగులకు పరుగు పందెం 100 మీటర్లు షాట్‌ఫుట్,క్యారం బోర్డు 10 నుండి 17 సంవత్సరాలు,18 నుండి 54 సంవత్సరాలో లోపు వయస్సు వరకు అందులకు పరుగు పందెం 100 మీటర్లు ఫుట్,చెస్ పోటీలు,బదిరులకు పరుగుపందెం 200 మీటర్లు,షాట్‌ఫుట్,క్యారం బోర్డు,శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్‌తో పరుగు పందెం,షాట్‌పుట్,క్యారం బోర్డు పోటీలు,మానసిక వికలాంగులకు పరుగు పందెం 200 మీటర్లు,షాట్‌ఫుట్,క్యారం బోర్డు 18 నుండి 54 సంవత్సరాల లోపు వయస్సు వరకు.కావున పై తెలిపిన ఈ ఆటల పోటీలు ఉదయం 9 గంటలకు స్వామి వివేకానంద మినీ స్టేడియం జగిత్యాల నందు ప్రారంభమగును.ఆసక్తి గల దివ్యాంగులు అందరు హాజరై విజయవంతం చేసి పాల్గొనవలసిందిగా కోరడమైంది.నోట్ ఆధార్‌కార్డు, అండ్ సదరం సర్టిఫికేట్స్,పుట్టిన తేది గురించి తనిఖీ చేయడం జరుగుతుంది.

# ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దేందుకు కర్తవ్యాన్ని నెరవేర్చాలి

## - సింగరేణి జిఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని సింగరేణి జిఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో సమావేశ మందిరంలో గనులలో భద్రత మెరుగు పరచడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి సమీక్ష సమావేశాన్ని జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన



సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గనులలో రక్షణ చర్యలు పటిష్టంగా అమలు పరుచుటకు, ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు. ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ రక్షణ మెరుగు పరుచుటకు గనులలో రక్షణ చర్యలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతీ రోజూ పరీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏరియాల వారిగా గనులలో తీసుకుంటున్న రక్షణ చర్యలు, ఇప్పటి వరకు గనుల వారిగా జరిగిన ప్రమాదాలకు గల కారణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎస్.గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఏరియా వర్క్‌షాప్ డిజిఎం జితేందర్ సింగ్, ఏరియా సేఫ్టీ అధికారి సాయి ప్రసాద్, ఓసిపి 5 పిఓ చంద్రశేఖర్, ఏజంట్స్ చిలుక శ్రీనివాస్, రమేష్, సింటార్స్ ఇన్‌ఛార్జి విజయ్ కుమార్ తదితరులున్నారు.

# రేపు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రేపు యైటింక్లయిన్‌కాలనీలోని సిఈఆర్ క్లబ్‌లో మాతా రిసెర్చ ఇన్సిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద వారి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేస్తారని, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్3 పరీక్ష

**కరీంనగర్,ప్రభాత వార్త:**

జిల్లాలో 17, 18 తేదీల్లో నిర్వహించిన గ్రూప్3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం మూడు సెషన్లుగా నిర్వహించిన పరీక్షలకు అధికారులు షెడ్యూల్లో పేర్కొన్న సమయానికి అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకుని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాశారు. అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు కార్డు పరిశీలించి, క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత పరీక్షకు అనుమతించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో సోమవారం కూడా 144 సెక్షన్ విధించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తూ పరీక్ష ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష ప్రశాంతంగా సాగేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో ప్రశ్నాపత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను తరలించారు. గ్రూప్ 3 పరీక్ష పూర్తయిన తర్వాత వివిధ పరీక్ష కేంద్రాల నుంచి ఆదివారం, సోమవారం వచ్చిన మూడు సెషన్లకు సంబంధించిన మొత్తం జవాబు పత్రాలకు సీల్ వేసిన అధికారులు వాటిని భారీ బందోబస్తు నడుమ హైదరాబాద్ కు తరలించారు. ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఏసిపి విజయ్ కుమార్, గ్రూప్3 పరీక్ష కోఆర్డినేటర్లు వరలక్ష్మి, సతీష్ కుమార్, సీఐలు కోటేశ్వర్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కాళీ చరణ్ తదితరులు పరీక్ష నిర్వహణలో పాల్గొన్నారు



## తైక్వాండో జాతీయ స్థాయి పోటీలకి ఎంపికైన విద్యార్థినులు

## అభినందనలు తెలిపిన కలెక్టర్

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

ఈ నెల 16, 17 తేదీలలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్ర స్థాయి పోటీలలో శ్రీచైతన్య డిఫెన్స్, స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థినులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి 68వ ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక కావడం జరిగింది. పతకాలు సాధించిన వారిలో ఎ.అక్షిత అండర్ 59 కేజీల ల విభాగంలో బంగారు పతకం,ఇ.శరణ్య 44 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైయ్యారు..అలాగే 52 కేజీల విభాగంలో తేజస్విని, 40 కేజీల విభాగంలో మహిత వెండి పతకాలు సాధించారు. వారికి కరీంనగర్ జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎంపికైన విద్యార్థినిలు డిసెంబర్ 20 నుండి 24 తేదీలలో మధ్యప్రదేశ్ లో జరిగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ జగన్మోహనరెడ్డి , పిడి లెంకల మహిపాల్ రెడ్డి తైక్వాండో కోచ్ బుర్ర ప్రవీణ్ కుమార్ గారు , పిఈటి రామక్రిష్ణ పాల్గొన్నారు..



# నల్లగొండ ఆలయ అభివృద్ధికి కృషి

# మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త**

మండలంలోని నల్లగొండ గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ప్రహరీ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు తగిన వసతులు కల్పించేందుకు దేవస్థానం పాలకవర్గం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బండారుపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మార్క నర్సయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నబోయిన రవి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బండారు రమేష్, పోల్ రమేష్, ఆశిక్ పాషా, బుధారపు శ్రీనివాస్, సిరిగిరి కొండల్ రావు, అబ్బుల్ రజాక్, వి.అనిల్, రొడ్డ సాగర్,కవ్వంపల్లి మనోహర్, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టిన

# అల్ఫోర్స్ ఎడ్యూ ఎగ్జిబిషన్

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

విద్యార్థులకు వివిధ విషయాల పట్ల అవగాహన ఉండాలని, వివిధ అంశాల్లో పట్టు సాధించే విధంగా తోడ్పాటునందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు.. సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఎడ్యూ ఎగ్జిబిషన్ ను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు తరగతి గదుల విషయాలతో పాటు సామాజిక స్పృహ కల్పించవల్సి న అవసరం చాలా ఉందని చెప్పారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళికల్లో భాగంగా వివిధ విషయాలలోని అంశాలను చాలా సమగ్రంగా తెలిపాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రాథమిక దశనుండే అంశాలను విశ్లేషాత్మంగా తెలిపి వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేసి ప్రోత్సాహం అందించాలని చెప్పారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ప్రతి విషయాన్ని చాలా సమగ్రంగా తెలిపినట్లైతే వారు ఆ విషయాలలో సృజనాత్మకంగా వివిధ పరిశోధనలను చేయడమే కాకుండా సమాజ హితానికి తోడ్పాటునందిస్తారని అభిప్రాయపడ్డారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వార్షిక ప్రణాళికల్లో అనేక విషయాలను నిష్ణాతులచే బోధించడం జరుగుతుందన్నారు.. ఆ విషయాలపట్ల పరీక్షలను నిర్వహిస్తు ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. అందరి విద్యార్థులకు విద్యను చాలా మార్గదర్శకంగా అందించాలనే సంకల్పంతో తల్లిదండ్రులు ఊహిస్తున్నటువంటి విద్యా విధానాన్ని గణనీయంగా, ప్రశంసనీయంగా అమలుపర్చడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు



# మృతుల కుటుంబాలను

# పరామర్శించిన జివిఆర్...

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ ఎర్ర మల్లయ్య తల్లి ఎర్ర లచ్చమ్మ, పచ్చునూర్ గ్రామంలో కైరి తిరుపతి మామ ముడగాని కనకయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి భార్య పుష్ప పలువురు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. సోమవారం మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పరామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే మానకొండూరు మండల కేంద్రంలో ని ఆర్ఎంపి బొమ్మర వేణి స్వామి తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. మృతదేహంపై జీవిఆర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్, బీఆర్ఎస్ నాయకులు శాతరాజు యాదగిరి, తొంటి అశోక్, దిలీప్, మందల రాజే దర్ రెడ్డి, పిట్టల శ్రీను, శేషి, ఎల్లయ్య, రవి, శ్రవణ్, నారాయణ, అజయ్, సుధాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు



కరీంనగర్ వార్త

# ప్రజావాణి దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించండి..

**కరీంనగర్, ప్రభాత వార్త:**



ప్రజావాణిలో స్వీకరించే దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ (రెవెన్యూ)తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం ప్రజా దర్బార్ లాగిన్ లో ఉన్న అన్ని దరఖాస్తులను వచ్చేనెల ఒకటికల్లా పరిష్కరించాలని మండలాల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో జిల్లా మైనారిటీ అధికారి పవన్ కుమార్, ఏవో సుధాకర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు

# స్టేట్ స్కూల్ గేమ్స్ లో

# కాకతీయ విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

తెలంగాణ స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు ఖమ్మం జిల్లాలో




నిర్వహించిన తెలంగాణ స్కూల్ గేమ్స్ లో అండర్14 అథ్లెటిక్ 200 మీటర్లు, 600 మీటర్లు, 80మీటర్లు విభాగాలలో కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు సమీరా బేగం ,ఆస్మీన్ బేగం లు గోల్డ్,సిల్వర్ మెడల్స్ ను సాధించారని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ సోమవారం తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థినులను పాఠశాలలో ఆయన అభినందించారు. స్పోర్ట్స్ , గేమ్స్ ల వల్ల విద్యార్థులందరికీ ఎంతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. గేమ్స్ లలో రాణిస్తే మంచి మంచి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయన్నారు.. విద్యార్థులందరూ చదువులకు ఎంత ప్రాముఖ్యత ఇస్తారో అలాగే స్పోర్ట్స్ కూడా అంతే ప్రాముఖ్యత ఇవ్వాలని విద్యార్థులందరికీ ఆయన సూచించారు.

## పలుగుల మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ గా కొక్కొండ సత్తయ్య గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

తుర్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త

వాసాల మర్రి పలుగుల మైసమ్మ దేవాలయ కమిటీ నూతన చైర్మన్గా కొక్కొండ సత్తయ్య గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోగల పలుగుల మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు .ప్రధాన కార్యదర్శిగా కనక నాగరాజు, ఉపాధ్యక్షులుగా చిన్నూరి మహేష్, ఇటుక పల్లి భాస్కర్, కోశాధికారిగా నాగపురి రమేష్, ఉప కార్యదర్శి లుగా పోతరాజు నరసింహులు, గుంటిపల్లి సత్తయ్య, తాండ్ర రాములు, గౌరవ సలహాదారులుగా పలుగుల లింగయ్య, తోడేటి జహంగీర్, సుక్క రామ నరసయ్య, జేరిపోతుల యాదగిరి, దుబ్బాక పాండు, కలకొండ బిక్షపతి, మీడియా పబ్లికేషన్ పోగుల ఆంజనేయులు, ప్రచార కమిటీ ఎరుకల శ్రీనివాస్, మెరుగు సతీష్, దుబ్బాక భాస్కర్ గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

### -ఎమ్మార్వో మహేందర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు అనుసారంగా రేషన్ బియ్యం పంపిణీ వ్యవస్థపై స్థానిక ఎమ్మార్వో మహేందర్రెడ్డి వివిధ రేషన్ దుకాణాలలో తనిఖీ చేయడం జరిగింది, ఇటీవల ప్రభాత వార్త దినపత్రికలో జోరుగా పిడిఎస్ దందా శీర్షికపై జిల్లా కలెక్టర్ స్పందించి ప్రతి ఒక్క వినియోగదారునికి రేషన్ బియ్యం సక్రమంగా చేరవేయాలని ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం తలలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

. ఆలేరు నవంబర్ 18 ప్రభాతవార్త



అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల ప్రెసిడెంట్ మాలోతు నరేష్ నాయక్ అన్నారు. సోమవారం ఎస్టి నాయకులను ముందస్తు అరెస్టు చేసి ఆలేరు పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడం గల్ నియోజకవర్గం చలో లగచర్ల పిలుపునిచ్చిన ఎస్టి నాయకులను ముందస్తు అరెస్టులు చేశారని అన్నారు గిరిజనులపై జరుగుతున్న దాడులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం గిరిజన భూములను అక్రమంగా ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడం ఏమైనా చర్య అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేతనైతే కొత్త ప్రాజెక్టులు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ అశోక్ నాయక్, ఎస్ టి సెల్ మండలాధ్యక్షుడు మాలోతు వినోద్ నాయక్ ,గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు కేతావత్ శ్రీరామ్ నాయక్, పాల్గొన్నారు

## పేదల సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమే

### -ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలం

### -ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి నెలకొంది

### -సిపిఐ( ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త :

పేదల సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమే అని సిపిఐ( ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ గుర్తు చేశారు. సోమవారం సీతారాం ఏమారి ప్రాంగణంలో సిపిఐ(ఎం) పార్టీ 9వ మండల మహాసభ వంకారాములు, వీరవేని అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందాయని విమర్శించారు. నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో దేశానికి రూ. 1,10,000 కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఆకలి, దారిద్రం, పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయిం దన్నారు. ప్రజల ఆగ్రహం నిరసనలు బయటికి రావడానికి ఇంకా ఎంతో సమయం పట్టదని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజావ్యతిరేక విధానాల మూలంగా ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి నెలకొంది అన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా ప్రజాపోరా టానికి వచ్చే పరిస్థితి నెలకొంది ఈ నేపథ్యంలో సిపిఐ (ఎం) ప్రజా ఉద్యమాలకు, బూర్జువా పార్టీలను నిలదీసేలా రోడ్లమీదకు వచ్చే ప్రజ ప్రజలకు ఎర్రజెండా నాయకత్వం వహించాలన్నారు. అడవుల నుంచి ఆదివాసులను దూరం చేయడానికి భద్రాచలం నియోజకవర్గం సిద్ధం చేశారు అన్నారు. పోలవరం పేరుతో విఆర్ పురం, చింతూరు, కూనవరం, భద్రాచలంలోని కొన్ని పంచాయతీలు ఆంధ్రాలో కలిపారు అన్నారు. ఉద్యమాలను ఉధృతం కోసం పార్టీలోకి యువకులను ఆహ్వానించి యువ రక్తం నింపాలని కార్యకర్తలకు పిలుపుని. చ్చారు.మహాసభ ప్రారంభానికి ముందు సభా ప్రాంగణంలో పార్టీ జెండాను సీనియర్ నాయకులు సుందరం నరసింహారావు ఆవిష్కరించారు. అమరులైన సున్నం రాజయ్య, గుర్రం వెంకటేశ్వరరావు, సారయ్య, చిట్టెం గురు మల్లయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### - భవిష్యత్తు ఎర్రజెండాదే

### -రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు

సమస్యలపై ప్రజలను సమీకరించి పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ




(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు అన్నారు. భవిష్యత్తు ఎర్రజెండాదే అన్నారు. గతంలో ఎంపిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్లను, గెలుపొందామని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలుపు బాటలు నడిపించి పూర్వవైభవాన్ని తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీ నాయకులతో ప్రజా సమస్యలు పరిష్కారం కావన్నారు. కూలీ రేటు, తునికాకు బోనస్, రైతు సమస్యలపై తలుపులు చేసింది కమ్యూనిస్టులే అని గుర్తు చేశారు. ఈ మహాసభలో ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ, రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు చిట్టిబాబు, మల్లారెడ్డి, రఘుపతి, గ్యానం వాసు, కుమ్మరి శీను పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## లంబడి హక్కుల పోరాట సమితిగిరిజన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు



నవంబర్ 18 ప్రభాతవార్త

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్యా సంతోష్ నాయక్ అన్నారు. సోమవారం లంబడి హక్కుల పోరాట సమితి, గిరిజన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. వ్యవసాయం చేసుకొని బతికే గిరిజనుల భూములు జోలికి వస్తే వదిలిపెట్టేది లేదని అన్నారు. ఫార్మా కంపెనీ పేర్లతో అగ్రవర్ణ భూములను పక్కనపెట్టి అమాయక ప్రజల భూములను లాక్కోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డికి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్, లింగా నాయక్, శ్రీహరి నాయక్, శేఖర్, హరి మోహన్, దేవేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో వ్యక్తి మృతి

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో న్యాతరి రాజయ్య(70) ఉదయం పొలం కోయించడానికి ఇంటి నుంచి వెళ్లి రాత్రి వరకు తిరిగి రాలేదు.ఉదయం అతని కొడుకు,తన తండ్రి రాజయ్య వారి పొలంలోనే చనిపోయి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది.మృతుడు గత సంవత్సరం గుండె నొప్పితో బాధపడుతూ పొలం కోస్తుండగా గుండెపోటుతో మరణించినట్లు మృతుని భార్య నర్సవ్వ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.కేసు దర్యాప్తు కొనసాగుతుంది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 18, ప్రభాతవార్త

కుటుంబ పోషణ భారమైన ఈ రోజుల్లో శస్త్ర చికిత్స చేయించుకోని ఆర్థికంగా వెనకబడిన బీద ప్రజలు ఏమి దిక్కుతోచని సమయంలో శస్త్ర చికిత్సకు అప్పుల భారమై తిని తినక డబ్బులు పెట్టి శస్త్ర చికిత్స చేయించుకొని నిరుపేదలైన వాళ్లకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారి సిఫారసు మేరకు మంజూరైన లబ్ధిదారులు దోర్నాల రామారావు 17,500, కొదుమూరి లక్ష్మి 40,000, ఎస్.కె ఆఫ్రిన్ 41,000, మొగిలిచర్ల ఉషశ్రీ 21,000, వెరిసి 119,500 రూపాయలు విలువ గల చెక్కులను రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు 25 డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారని తెలియ జేస్తున్నాము. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ లబ్ధిదారులు డబ్బులను వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని హాస్పిటల్ మరియు మందులకు వాడుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగశెట్టి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ నగర నాయకులు యం నాగభూషణం, మైనార్టీ నాయకులు ఎస్కె ఖాజా, కందికొండ శ్రీను, గోజే వీరన్న, మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్కు ఉత్తమ అవార్డులు

మేళ్లచెరువు నవంబర్ 18 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ సున్నపురాయి గనుల నిర్వహణకు విజయవాడలో జరిగిన 39వ సున్నపురాయి గనుల జాతీయ భ ద్రతావారోత్సవా ల ముగింపు సభలో మై హోం వేపలమాదారం మైన్స్ కు, చౌటపల్లి మైన్స్ కు సున్నపురాయి గనుల నిర్వహణకు, ఉత్పత్తి నాణ్యతకు ఉత్తమ అవార్డులు లభించా యి. ఇట్టి అవార్డులను మైన్స్ సేఫ్టీ రాష్ట్ర అధికారులు ప్రవీణ్కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం పరిశ్రమలో జరిగిన ఉద్యోగుల, కార్మికుల సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తమ అవార్డులు లభించడం ఉద్యోగుల, కార్మికుల ప్రత్యేక కృషి అని అన్నారు. పాల్గొన్నారు.

# సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్

**-ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి ప్రభాతవార్త :

సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతు ఖాతాల్లో సన్న వడ్లకు క్వింటాలుకు 500 బోనస్ జమవుతుందని , ప్రతి గింజను కొనుగోలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు మండలంలోని రాంపెల్లి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్ను సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఖాతాలో బోనస్ పడుతున్న కూడా ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడడం ప్రారంభమైందని రైతులెవరు అదేర్య పడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందన్నారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత తనది అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర



చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామిడి నర్సింహా రెడ్డి, సంపత్ రావు, కనపర్తి ప్రభాకర్ రావు, గన్నమానేని తిరుపతి రావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# పోలీసులే ప్రభుత్వమన్నట్లుగా కాంగ్రెస్ పాలన

**- మహిళా కార్పొరేటర్లపై అసభ్య పదజాలంతో మాట్లాడటం దారుణం**

**- బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులపై కక్ష సాధింపు చర్యలు**

**- మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని, ప్రభుత్వం ఏమి చెబితే పోలీసులు అదే చేస్తున్నారని, న్యాయాన్ని రక్షించాల్సి న పోలీసులు అన్యాయం వైపు నిలుస్తున్నారని, పోలీసులే ప్రభుత్వమన్నట్లుగా రాష్ట్రంలో రేవంత్ సర్కారు పాలన కొనసాగిస్తున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టిబిజికెఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం పోలీసు మయం అయ్యిందని, మునుపెన్నడూ చూడని విధంగా రాష్ట్రంలో దౌర్జన్యం, దమనకాండతో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. రామగుండంలో నలుగురు మహిళా కార్పొరేటర్లపై పోలీసు ఉన్నతాధికారి అసభ్య పదజాలంతో మాట్లాడటం దారుణమన్నారు. కృష్ణనగర్‌లో డిప్యూటీ మేయర్‌పై పెట్రోల్ పోసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేయలేదని, ఫిర్యాదు చేసిన వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అనే అనుమానాలు వస్తున్నాయని అన్నారు. తిలక్ నగర్, లక్ష్మినగర్, చౌరస్తాలో నిరుపేదల కట్టడాలు అక్రమంగా కూల్చివేశారని, వారు ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూడపకుండా వారి జీవితాలను రోడ్డుపై పడేశారని అన్నారు. సింగరేణి, మున్సిపల్ అధికారులు ఈ కూల్చివేతలు ఎందురు చేస్తున్నారో... ఎవరి కోసం నూతన కాంప్లెక్స్ నిర్మాణాలు చేస్తారో సమాధానం చెప్పాలని అన్నారు. బిఆర్ఎస్ కార్పొరేటర్ అనే





ఒకే ఒక్క కారణంతో సిరి పంక్షన్ హాల్ కూల్చివేశారని, హైకోర్టు నుంచి స్టే ఆర్డర్ ఉన్న కుట్ర పూరితంగా కూల్చివేశారని అన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, పోలీసులు, పాలకుల ఆదేశాలను అమలు చేస్తామన్న తీరు బాగాలేదని అన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, కుమ్మరి శ్రీనివాస్, రమణా రెడ్డి, కవిత సరోజిని, నాయకులు నడిపల్లి అభిషేక్ రావు, మెతుకు దేవరాజు, నూతి తిరుపతి, పిల్లి రమేష్, బుర్ర శంకర్ గౌడ్, సట్టు శ్రీనివాస్, తోకల రమేష్, జడ్సన్, అడ్లూరి రాములు, ఇరుగురాళ్ల శ్రావణ్, కర్రీ ఓదెలు, కోడి రామకృష్ణ, ఆవునూరి వెంకటేష్ తదితరులున్నారు.

# మహనీయుల విగ్రహాలను ప్రభుత్వ పరంగా ఆవిష్కరించాలి

**- మంత్రికి విన్నవించిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలో ఎల్ఎండి వద్ద ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బిఆర్. అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ప్రభు త్వ పరంగా ఆవిష్కరించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ సోమవారం కలిసి కోరారు. ముందుగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం తెలిపి, అనంతరం సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే ప్రభుత్వం పరంగా ఆవిష్కరించేందుకు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారని కాంపల్లి సతీష్ తెలిపారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె పిలుపు

**-నేడు నల్ల బ్యాడ్జీలను ధరింపు**

**- రేపటినుండి టూల్ డౌన్**

పాలకుర్తి ప్రభాతవార్త.

దీపావళి బోనుస్ విషయంలో కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చారు. నిన్న మొన్నటి వరకు పర్మనెంట్ కార్మికుల విషయంలో ఇబ్బంది పడ్డ యాజమాన్యం సమస్యను ఏదో విధంగా సర్దుబాటు చేసుకుంది. అయితే కాంట్రాక్ట్ కార్మికుల కు సంబంధించిన బోనస్ కూడా ఇంకా పరిష్క ృతంగా ఉండడంతో ఇప్పుడు కాంట్రాక్ట్ కార్మికులతో ఒప్పందానికి రావాల్సి న అవసరం ఉన్నది. గత వారం రోజుల క్రితం బోనస్ విషయంలో జాప్యం జరుగుతుందని యూనియన్ అధ్యక్షుడు కౌశిక హరి నాయకత్వంలో కార్మికులంతా నిరసన గలాన్ని వినిపించారు. కంపెనీ ప్లాంట్ హెడ్ మందల శ్రీనివాస్ రెడ్డి కార్మికుల నిరసన శిబిరానికి వచ్చి రెండు రోజుల గడువు ఇవ్వాలని అడగడం జరిగింది. రెండు రోజులు కూడా పూర్తవడంతో సోమవారం సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. యూనియన్ అధ్యక్షుడు కౌశిక హరి సోమవారం కంపెనీ అధికారులను కలిసి జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ సమ్మె నోటీసు అందజేశారు. సాయంత్రం ఐదు గంటల వరకు వేచి చూస్తామని యాజమాన్యం నుండి సానుకూల స్పందన రాని పక్షములో సమ్మెకు దిగాల్సి ఉంటుందని ఆయన అధికారులకు చెప్పడం జరిగింది. సాయంత్రం వరకు కూడా అధికారులు స్పందించకపోవడంతో ఆయన మరోసారి సాయంత్రం కార్మికులందరినీ కలిసి వారి అభిప్రాయాలను సేకరించారు. మంగళవారం నాడు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని తీర్మానించడం జరిగింది. బుధవారం నుండి టూల్ డౌన్ కు యూనియన్ నాయకత్వం తీర్మానం చేయడం జరిగింది. గతంలో ఎన్నడు కూడా బోనస్ విషయంలో ఇంత జాప్యం జరగలేదని యూనియన్ అధ్యక్షుడు కౌశిక హరి ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. యాజమాన్యం ఇక ఏమాత్రం జాక్యం చేయకుండా బోనస్ విషయంలో స్పందించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఒకవేళ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల విషయంలో ఏమాత్రం జాప్యం చేసిన కంపెనీలో పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయే అవకాశాలు లేకపోలేదు.

## పెద్దపల్లి వార్త



**పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ**

# 1 న మాలల గర్జనను విజయవంతం చేయండి

**-పోరాట సమితి కోచైర్మన్ కనకరాజ్**

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త :



డిసెంబర్ 1న హైద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన ను విజయవంతం చేయాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో చైర్మన్ లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో ఛైర్మెన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి నల్లాల కనకరాజ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకునేలా రాష్ట్రాలకు అవకాశం ఇవ్వడంతో వర్గీకరణను వ్యతిరేకిస్తూ తెలంగాణ లోని మాల ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, వివిధ వర్గాల వారంతా ఒకే కూటమిగా ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు ఉద్యమ కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జిల్లా సమావేశాలు నిర్వహించి మాలలను సమాయత్తం చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సింహ గర్జనకు ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, ఇంజనీర్లు, వ్యాపారవేత్తలు, న్యాయవాదులు,డాక్టర్ లు, కార్మికులు, కర్షకులు, మహిళలు ఖదం తొక్కి సభ విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సదస్సు పోస్టర్లు ఆవిష్కరించారు. మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బద్దం దానియల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు కోదాటి రాజ కొమురయ్య, మండిగ రాజనర్సు, బొల్లం లక్ష్మణ్, కొండి సంజీవ్, రమేష్, మహేందర్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

**డీన్ ఫ్యాకల్టీ ఫార్మసీ ఆచార్య గాదె సమ్మయ్య**

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :**

బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఫామ్ డి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని డీన్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ కేయూ ఆచార్య గాదె సమ్మయ్య అన్నారు. సహస్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ హన్మకొండ 2024-25విద్యాసంవత్స రంలో కొత్తగా వచ్చిన బీఫార్మసీ, ఫార్మా డీ కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి డీన్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ కేయూ ఆచార్య గాదె సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీఫార్మసీ, ఫార్మ్‌డీ కోర్సు పూర్తి చేసిన తరువాత వివిధ అవకాశాలు, కెరీర్ ఎంపికలపై ఆయన హైలెట్ చేశారు. బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఫామ్ డి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, క్లినికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, రెగ్యులేటరీ అఫైర్స్, ఫార్మకో విజిలెన్స్, డ్రగ్ ఇన్స్పెక్టర్, మ్యానుఫ్యాక్షర్ కెమిస్ట్‌గా మెడికల్ కోడింగ్‌లో ఫార్మకో విజిలెనన్స కెమిస్ట్‌గా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిని సత్కరించారు. డా.తిప్పని ప్రొ.గన్ను ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ సరైన సమన్వయం, డిజిటల్ కనెక్టివిటి, ఖచ్చితమైన ప్రణాళికతో తన ఉనికిని చాటుకున్నారు. హెచ్‌ఓడిలు తరగతి ఉపాధ్యాయులు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

..ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర ప్రభాతవార్త** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కొరిక్యాల సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలను మరింత వేగవంతం చేయాలని అన్నారు ఏ కేంద్రంలోనైనా ధాన్యం కొనుగోలను నిర్లక్ష్యం చేసినట్లు తన దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటానని అన్నారు రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు అన్ని రకాల సదు పాయాలను కల్పించాలని అన్నారు ధాన్యం అమ్మిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారని అన్నారు తక్కువ ధరలకు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యాన్ని అమ్మి అహర్నిశలు శ్రమించే అన్నదాతలు నష్టపోవద్దని రైతులకు సూచించారు నాణ్యమైన ధాన్యాన్ని వరి



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మంచి మద్దతు ధర పొందడంతో పాటు సన్నాలకు బోనస్ కూడా పొందాలని సూచించారు రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను తరచుగా సందర్శించాలి

..రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా పెట్టాలి
..సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
..పేకాట స్థావరాలపై ఉక్కు పాదం మోపాలి
..కరీంనగర్ సిపి అభిషేక్ మొహం తీ



**చొప్పదండి ప్రభాతవార్త** తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామంలో తరచుగా సందర్శించి స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కరీంనగర్ సిపి అభిషేక్ మొహం తీ అన్నారు ఈ మేరకు చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు పోలీస్ స్టేషన్ను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేశారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు పోలీస్ స్టేషన్ ఎస్సై వి.శేఖర్ తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక వనభోజన కార్యక్రమం

పలువురు ప్రముఖులను సాలువాతో సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

**ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 18** నందికొండ మున్సిపాలిటీలో హిల్ కాలనీ డౌన్ పార్కు వద్ద శ్రీ ముత్యాలమ్మ(కాలికాదేవి) అమ్మవారి దర్శించుకున్నారు నల్గొండ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, సోమవారం దేవాలయం నూతన కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముత్యాలమ్మ అమ్మవారిని, లింగారెడ్డి దర్శించుకున్నారు, వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాలువాతో ఘనంగా సన్మానించారు, వారితో పాటు అనుముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పదవ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు, 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, ఐదవ వార్డు కౌన్సిలర్ రమేష్ ఒకటవ వార్డు కౌన్సిలర్ మంగత నాయక్, విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్, అడ్వకేట్ వినోద్, బీసీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్ రిటైర్డ్ జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రాజు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు పార్టీ సీనియర్ నాయకులు ఉంగరాల శ్రీను తదితరులు ముత్యాలమ్మ అమ్మవారిని



దర్శించుకున్నారు, వారికి ఆలయ కమిటీ సభ్యులు సాలువాతో ఘనంగా సన్మానించారు, అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, పరిసర ప్రాంతాల నుంచి స్వామి మాల ధారణ ధరించిన స్వాములు అమ్మవారిని దర్శించుకున్నారు, స్వామి నామస్మరనతో ఆలయంలో మారుమోగింది అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు ఈ సందర్భంగా కర్నాటి లింగారెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో దేవాలయాలని దర్శించుకోవాలని అన్నారు, అమ్మవారి రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మంజుల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి మందరఘువీర్ (బిన్నీ), కోశాధికారి సభావత్ చంద్రమౌళి నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, బొట్టు శ్రీను, కాటూ కృష్ణ, స్టీరింగ్ కమిటీ సభ్యులు మర్రిపూడి శ్రీనివాస్, మాయకోటి శంకర్, చెరుపల్లి శ్రీనివాస్(వాసు), నాగార్జున (బ్రో), చెవుల ఎల్లయ్య యాదవ్, వెంకటేశ్వర్లు గౌడ్, మంజుల, సత్యనారాయణ, పి. యోహాను, పూజారులు మోహన్ గౌడ్, స్వతంత్ర బాబు నారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిపిఎం మండల మహాసభ

*కట్టంగూర్, నవంబర్ 16, ప్రభాతవార్త*

ఈనెల 19న మంగళవారం మండల పరిధిలోని ఇస్మాయిల్ పెల్లిలో సిపిఎం మండల 8వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు తెలిపారు. ఆదివారం ఇస్మాయిల్ పెల్లి గ్రామంలో మండల మహాసభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎంపిక చేయబడిన రెండు వందల మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల నుండి చేసిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలను రూపొందిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాద సైదులు, పెంజర్ల కృష్ణ, జాల ఆంజనేయులు, చిలుకూరి సైదులు, యనమల ప్రవీణ్, గోపిరెడ్డి సందీప్ రెడ్డి, మాద శ్రీను, బొడ్డుపల్లి నరసింహ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

..కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త** మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన కటకొల లచ్చయ్య గుండెపోటుతో మృతిచెందగా ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి అన్నారు మేరకు చొప్పదండిశాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి ఆయన 5వేల నగదును అందించి మాట్లాడారు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు మరింత దాతలు ముందుకు వచ్చి మృతుని కుటుంబానికి బాసటగా నిలవాలని కోరారు మృతుడు గుండెపోటుతో మరణించడం బాధాకరమని మృతుని పట్ల సంతాపం దిగ్భ్రంతిని వ్యక్తం చేశారు మృతునికుటుంబాన్ని ఆదు కునేందుకు సేవా భావం కలిగిన వారు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కాట్నపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు

# అధిక డోస్ ఉన్న మెడిసిన్ వాడితే అనర్థాలు ఉంటాయి

..మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన



**చొప్పదండి ప్రభాతవార్త** అనారోగ్య సమస్యలు ఉత్పన్నమైనప్పుడు అధిక డోస్ కలిగిన మాత్రలను వాడితే కొన్ని సందర్భాలలో అనర్థాలు చోటు చేసుకుంటాయని మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన సూచించారు ఈ మేరకు ఆసుపత్రికి వచ్చిన పలువురు అనారోగ్య బాధితులతో ఏ ఎమ్ ఆర్ పై అవగాహన నిర్వహించారు తక్కువ మోతాదు కలిగిన గోలీలను వినియోగిస్తే ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని సూచించారు ప్రతి ఒక్కరూ వైద్యుల సూచనల మేరకు మందులను వాడాలని సూచించారు కొందరు తొందరగా నయం కావాలని అధిక మోతాదు కలిగిన గోలీలను వాడటం వలన కొన్ని అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని అన్నారు మాత్రలు వాడినప్పుడు ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు పౌష్టికాహారాన్ని తీసుకుంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావన్నారు ప్రతి ఒక్కరూ మొదటి దశలోనే ఆహారాన్ని తీసుకుంటే మాత్రలు వేసుకోవాల్సిన అవసరము రాదని అన్నారు బిపి మధుమేహం కలిగిన వారు పలు జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిహెచ్ఓ. వెంకట స్వామి సూపర్వైజర్ జాకీర్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్లేస్మెంట్ డ్రైవ్

**నార్కట్పల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త** మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నేడు ఉదయం ప్లేస్మెంట్ డ్రైవ్ను నిర్వహించ నున్నట్లు డైరెక్టర్ వై.ప్రశాంతి తెలిపారు. మంగళవారం యునివర్సిటీలోని సెమినార్ హాల్ ఆర్ట్స్ బ్లాక్ నందు నిర్మాణ్ హైద్రాబాద్ వారి సహకారంతో నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని పూర్తి వివరాలకు తనను చరవాణి సంఖ్య 9010203857 పై సంప్రదించాలి కోరారు.

# గూడూరులో రోడ్లపై అక్రమ నిర్మాణాలు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**- ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదు**

**- ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థానికులు, ప్రయాణికులు**

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ లోని గూడూరు గ్రామంలో బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మించిన నిర్మాణాలు రోడ్డును ఆక్రమించడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఆవేదన కు గురవుతున్నారు.

**- సమస్య**

బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న కొత్త భవనాలు, ర్యాంపుల నిర్మాణంతో బస్టాండ్ నుంచి గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారి ఇరుకుగా మారింది. దానితో పాటు స్థానికంగా ఉండే వాహనాలు ఇరుకుగా ఉన్న రోడ్డుపైనే నిలపడం వలన వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. డ్రైవర్లు, ప్రయాణీకులకు ఒక ముఖ్యమైన సవాలుగా ఉంది.

**- స్థానికుల ఆందోళన...**

గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని



స్థానికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని వెంటనే సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు, వాహనదారులు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎల్.రమణ నివాసంలో టిఆర్ఎస్ నాయకుని జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు,ఇటీవల వెలమ సంక్షేమ మండలి కోశాధికారి ఎన్నికైన వెన్నమనేని కృష్ణారావు జన్మదిన సందర్భంగా కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ నివాసంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిల్నేని సాగర్‌రావు,ఒరుగంటి ప్రభాకర్‌రావు,గుండేటి శ్రీధర్,వొల్లల గంగాధర్,మల్లారెడ్డి,పులి మల్లేశం,బుర్ర శ్రీధర్‌గౌడ్,సర్వేశ్వర్,అజ్హర్,ఇమ్రాన్,పవన్,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే వివరాలు అందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే వివరాలను సోమవారం కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు,మాజీమంత్రి,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,వారి కుటుంబ సభ్యుల వివరాలు సర్వే అధికారులకు అందించారు.జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌లోని తన నివాసంకు వచ్చిన ఎన్యుమరేటర్లకు ఎమ్మెల్సీ వివరాలను వెల్లడించారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ అండ్ బి ఎఈఈలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో సారంగాపూర్,రాయికల్ మండలాల్లో ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్‌లో ఎఈఈగా బాద్యతలు స్వీకరించిన సందర్బంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 16వ వార్డుకి చెందిన వీరబత్తిని లక్ష్మయ్య రిటైర్డ్ టీచర్ మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్. జగిత్యాల పట్టణ 17వ వార్డు విద్యానగర్‌కు చెందిన చిట్నేని కరుణాకర్ రావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట కూతురు రాజేష్ కౌన్సిలర్,పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు ఆనందరావు,వేణు గోపాల్‌రావు,రవీంధర్‌రావు, అశోక్‌రావు, పుత్తయ్య,దయానంద్,రాజు,ప్రదీప్,తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో చిట్నేని కరుణాకర్‌రావు మరణించగా పార్థీవ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.వారి వెంట కాంగ్రెస్ నాయకులు సింగరావు అడ్వకేట్ సురేందర్ తదితర నాయకులు ఉన్నారు.అనంతరం జగిత్యాల పట్టణంలోని అరవింద్‌నగర్‌లో గౌరిశెట్టి చిరంజీవి సతీమణికి ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరగగా వారి నివాసంలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ.వారి వెంట కాంగ్రెస్ నాయకులు కమాటల శ్రీనివాస్ ఉన్నారు.

# వేములవాడ వార్త

## సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

**- కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడకు వస్తున్నారు. ఈ నెల 20వ తేదీన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని బహిరంగ సభలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం నియోజక వర్గ కాంగ్రెస్ శ్రేణులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఏడాది పాలనలో ప్రజా పాలన విజయాల ప్రచారమే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు. సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. బుధవారం ఉదయం 10:30వరకు ముఖ్యమంత్రి వేములవాడ చేరుకుంటారని, రాజన్న దర్శనం అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.

## దివ్యాంగులకు ఆర్టీసి బస్‌పాస్ ల పంపిణీ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో సోమవారం ఆ గ్రామ యువనేత ఎట్టెపు మహేష్ ఆధ్వర్యంలో 80 మంది దివ్యాంగులకు హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ ముఖ్య అతిధిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...... ఆర్టీసీ బస్ లలో 50 శాతం సబ్సిడీతో రవాణా సౌకర్యాన్ని వారికి కల్పిస్తూ ప్రతి సంవత్సరం బస్ పాస్ లను అందజేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్ లలోనే ప్రయాణించి మీ గమ్యాన్ని సురక్షితంగా రవాణా సౌకర్యముంటుందన్నారు. డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ ను మహేష్ తో పాటు గ్రామస్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగి తాళ్ళపల్లి శ్రీనివాస్, మారముల్ల కొమురయ్య, దొమ్మటి రాజమల్లు, కామిడి శ్రీపతి రెడ్డి, న్యాలి సంపత్, సత్య నారాయణ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీఎం సభ సందర్భంగా ప్రయాణికులు ఇక్కట్లు

**బస్సుల కోసం హనుమకొండ బస్టాండ్ లో ప్రయాణికుల పడి గాపులు**

ప్రభాతవార్త, బాలసముద్రం :

మంగళవారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగే భారీ బహిరంగ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తొమ్మిది డిపో నుండి సీఎం సభకు ఆర్టీసీ బస్సులను ముందస్తుగా ఏర్పాటు చేసే సన్నాహాల్లో భాగంగా బస్సుల కొరత ఏర్పడడంతో హనుమకొండ బస్టాండ్ లో ప్రయాణికులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతి డిపో నుండి బహిరంగ సభకు ముందస్తుగా బస్సులు ఏర్పాటు చేయడం కోసం ఆర్టీసీ అధికారులు నిమగ్నం అవ్వడంతో ప్రయాణికుల ఇబ్బంది స్పష్టంగా కనిపిస్తోంది. మంగళవారం జరిగే బహిరంగ సభకు డిపోల వారీగా హన్మకొండ డిపో నుండి 81 బస్సులు, వరంగల్ 1 నుండి 36 బస్సులు, వరంగల్ 2 నుండి 44 బస్సులు, జనగాం నుండి 80 బస్సులు, తొర్రూర్ నుండి 65 బస్సులు, పరకాల నుండి 45, బస్సులు భూపాలపల్లి నుండి 52 బస్సులు, నర్సంపేట నుండి 68 బస్సులు మహబూబాబాద్ నుండి 40 బస్సులు సీఎం సభకు కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. దీనిని బట్టి ఉమ్మడి వరంగల్ జిల్లాలలోని తొమ్మిది డిపోల బస్టాండ్లో రేపు ప్రయాణికులకు బస్సుల కొరత తీవ్రంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

# బోర్డులకే పరితమైన క్రీడా ప్రాంగణాలు

**-పేరుకే క్రీడా ప్రాంగణాలు**

**మంథనిరూరల్, ప్రభాతవార్త:**

తెలంగాణ క్రీడ ప్రాంగణం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో క్రీడ మైదానం ఏర్పాటు కోసం గత ప్రభుత్వం 2022లో రూపొందించింది. గ్రామాలలో అందుబాటులో ఉన్న స్థలాలను ఎంపిక చేసి ఉపాధి హామీ నిధులతో తెలంగాణ క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహిస్తూ యువత తాము ఎంచుకున్న క్రీడలలో శిక్షణ పొందడానికి గత ప్రభుత్వం తెలంగాణ క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. యువతలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలని ప్రభుత్వ లక్ష్యం ఉన్నతంగా ఉన్న క్షేత్రస్థాయిలో అధికారులు ఆనాటి ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో ప్రభుత్వం లక్ష్యం నీరుగారి పోయింది. మంథని మండలంలోని 33 గ్రామాలలో తెలంగాణ క్రీడ ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కొక్క గ్రామానికి సుమారుగా లక్ష డెబ్బై వేల నుండి 3 లక్షల వరకు గ్రామీణ క్రీడా ప్రాంగణానికి నిధులు మంజూరుఅయినాయి. గద్దలపల్లి గ్రామానికి స్థలం లేకనిధులు మంజూరు కాలేదు. ప్రతి క్రీడ ప్రాంగణమునకు సుమారు ఎకరం స్థలం విస్తీర్ణం తగ్గకుండా ఉండాలని అధికారులు ఆదేశాలు ఇస్తే ప్రతి రెవెన్యూ అధికారి సంబంధిత గ్రామపంచాయతీకి స్థలాన్ని అప్పగించారు. విద్యార్థులకు యువత వ్యాయామంతో ఆరోగ్యాన్ని కాపాడు కుంటారని భావించారు కానీ అప్పటి అధికారులు ప్రజాప్రతినిధులు భిన్నంగా పనులు చేపట్టడంతో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ప్రచారం జరిగింది. మంథని మండలంలోని కొన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఊరికి దూరంగా ఏర్పాటు చేయడంతో చెత్తాచెదారం పిచ్చి మొక్కలతో నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితమయ్యాయి. స్థలాలు దొరకగా గ్రామాలకు దూరంగా పాఠశాలల మైదానంలో క్రీడా ప్రాంగణాల బోర్డులను ఏర్పాటు చేసి మమ అనిపించారు. దీనితో వీటిని పట్టించికున్న దాఖలాలు లేవు అందువల్ల అవి బోర్డులకే పరిమితం అయ్యాయి. యువతకు ఉపయోగ పడని దుస్థితి నెలకొంది. కొన్ని గ్రామాలలో బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపిస్తున్నారు. క్రీడా ప్రాంగణంలో ఆటలు



ఆడిన దాఖలాలు లేవని యువత వాపోతున్నారు. లక్షలు వెచ్చించి గ్రామీణ క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. పంచాయతీలకు పంపిణీ చేసిన క్రీడా వస్తువులు సంచుల్లోనే ఉంచి మూలన పడేశారు. ఇప్పటికైనా వాటిని వినియోగంలోకి తీసుకవచ్చి గ్రామీణ యువతను ప్రోత్సహించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కనిపించని క్రీడా సామాగ్రి.. మంథని మండలంలోని క్రీడ ప్రాంగణంలో క్రీడా సామాగ్రి కనిపించకపోవడం గమనహార్యం గ్రామీణ క్రీడా ప్రాంగణంలో ముందు ఓ ఆర్చి ఏర్పాటు చేసి అందులో ఏలాంటి క్రీడా సామాగ్రి ఏర్పాటు లేదు.

# నారాయణరెడ్డి వాఖ్యలతో భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు

**- ఎక్కడికక్కడ తిప్పికొడుతున్న వైనం**
**- పలు పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు**
**- బిఆర్ఎస్, బిజెపి నాయకుల కుమ్మక్కు రాజకీయాలు అంటున్న కాంగ్రెస్**

**మంథని – ప్రభాతవార్త**

మంథని నియోజకవర్గంలో ప్రశాంతంగా ఉన్న సమయంలో బిజెపి నాయకుడు చల్లా నారాయణరెడ్డి రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అతని సోదరుడు శ్రీనుబాబుపైన చేసిన వాఖ్యలు ఒక్కసారిగా దుమారం లేపాయి. చల్లా నారాయణరెడ్డి చేసి వాఖ్యలను నియోజకవర్గం స్థాయిలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడికక్కడే తిప్పి కొట్టారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో జరిగిన విషయమని చెపుతున్న చల్లా నారాయణరెడ్డి ఇన్ని సంవత్సరాలు ఎందుకు మౌనంగా ఉన్నాడని కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు. ఇంతకాలం అదికార పార్టీలో ఉన్న నారాయణరెడ్డి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి పోలీసుల దృష్టికి ఎందకు తీసుకరాలేదని కేవలం రాజకీయ ఉనికి కోల్పోయిన నారాయణరెడ్డి తన ఉనికి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని అదేవిధంగా నియోజకవర ్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక బిఆర్ఎస్, బిజెపి నాయకులు కలసి నాటకమాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి పక్ష పార్టీల ఉనికి పోయిందని ఏంచేయాలో తెలియని స్థితిలో మంత్రి శ్రీధర్‌బాబు పేరును వాడుకుంటున్నారని వారు పేర్కొన్నారు. హత్యా రాజకీయాలు చేయటం ఎవరి సంస్కృతో నియోజకవర్గం ప్రజలందరికి తెలుసునని దాని గురించి ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. కాగా నారాయణరెడ్డి చేసిన తప్పుడు వాఖ్యలపైన మంథని నియోజకవర్గంలోని మంథని, మహాదేవపూర్, ముత్తారం, రామగిరి, కాటారం పోలీసుస్టేషన్లలో కాంగ్రెస్ నాయకులు నారాయణరెడ్డిపైన ఫిర్యాదు చేశారు. రాష్ట్రస్థాయిలో కీలక పదవిలో ఉండి రా ష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబుపైన అతని సోదరుడు శ్రీనుబాబుపైన పరువు నష్టం కల్గించే విధంగా తప్పుడు ఆరోపణలు చేసిన




నారాయణరెడ్డిపైన చట్టపరంగా చర్యలు తీసుకనే వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. నియోజకవర్గం అభివృద్ధిలో పాలు పంచుకునే విధంగా ప్రతిపక్షపార్టీల నాయకులు ఉండాలి కాని అ బివృద్ధిని చూసి తట్టుకోలేక తప్పుడు ఆరోపణలు చేయటాన్ని ప్రజలు ప్రతిపక్ష పార్టీలనాయకులను క్షమించరని వారు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా చల్లా నారాయణ ెండ్డి చేసి తప్పుడు వాఖ్యలు గత రెండు రోజుల నుండి నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. దీనిపైన పోలీసులు ఏవిధంగా చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

**- మున్సిపల్ కమీషనర్ మనోహర్**

**మంథని – ప్రభాతవార్త**

మంథని మున్సిపల్ పరిధిలోని 13వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయటానికి మున్సిపల్ కార్యాల యంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని మున్సిపల్ కమీషనర్ మనోహర్ తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు వారి వార్డుల్లో ఎదుర్కొంటు ఏలాంటి సమస్యలైన డ్రైనేజీ.వీధిదీపాలు, చెత్తాచెదారంతో పాటు ఇతరా త్ర ఏలాంటి సమస్యలు ఉన్నను మున్సిపల్ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్‌కు ఫోన్‌ద్వార సమాచారం ఇస్తే సరిపోతుందని ఆ సమస్యను నోట్ చేసుకుని వెంటనే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈకౌంటర్‌కు ఫోన్ చేయాలనుకునే వారు 8500766261 ఫోన్ చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఈ కౌంటర్‌లో ఉండేవ్యక్తి సమాచారాన్ని రిజిస్టర్‌లో



రాసి తమ దృష్టికి తీసుకవస్తారని ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నేడు జరిగే జిల్లా సిపిఎం పార్టీ మహాసభలు

# కార్మిక వర్గం తరలివచ్చి విజయవంతం చేయాలి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో నేడు జరిగే జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించారు. జిల్లా మహాసభలకు ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర రథసారధినీయులు మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, అతిధులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, అలాగే సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు తప్పెట్ల స్కైలబ్ విచ్చేస్తున్న సందర్భంలో విజయవంతం చేయాలని మండల సిపిఎం పార్టీ పక్షాన కార్మిక వర్గానికి కోరుతున్నామని అన్నారు. మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గురుజాల శ్రీధర్, కొదురుపాక హమాలీ కార్మికులు కుడుదుల అంజయ్య, రాగుల సంపత్, ఎండ్ల ప్రవీణ్, ఎలగందుల మల్లేశం, ఎలగందుల నాగరాజు, సట్టా లచ్చయ్య పాల్గొన్నారు.




# సమగ్ర సర్వే కోడ్స్ లో తప్పులు దొర్లవద్దు

**-ఎంపీడీఓ శైలాజ రాణి**

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండలంలో జరుగుతున్న సమగ్ర సర్వేలో కోడ్స్ లో తప్పులు దొర్లవద్దని ఎంపీడీఓ బద్రి శైలాజ రాణి కోరారు. రామగిరి మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం సమగ్ర సర్వే కు సంబందించి సమీక్ష సమావేశం జరిగింది. అన్ని గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర సర్వే వేగవంతంగా జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వము కుల గణనా, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తుందని అన్నారు. సర్వే చేస్తున్న క్రమంలో నింపే ఫారంలలో కోడ్స్ సక్రమంగా వేయాలని ఆమె సూచించారు. కోడ్స్ పై ఉన్న అనుమానాలను ఆమె నివృత్తి చేశారు. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితి గతులను అడిగి తెలుసుకుంటు, సక్రమంగా ఫారంలు నింపాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ దేవరకొండ ఉమేష్, ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత, పర్కల. శారదా, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్, రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, ఏ.ఎస్.ఓ శైలాజ, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు పాల్గొన్నారు.

# మంథని మండలంలో 80 శాతం పూర్తయిన ఇంటింటి కుటుంబ సర్వే

**మంథనిరూరల్, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వే మంథని మండలంలో 80 శాతం పూర్తి అయినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ పూర్ణచందర్ రావుతెలిపారు. సోమవారం సర్వే పర్య వేక్షణలో భాగంగా మండలం లోని గాజులపల్లి, గుమ్మనూరు, లక్కేపూర్, గ్రామాలలో నిర్వహించిన ఇంటింటి సర్వే ప్రక్రియను ఆయన పర్యవేక్షిం చారు. పూర్తయిన సర్వే పారాలను సంబంధిత సూపర్వైజర్ల ద్వారా మండల పరిషత్ కార్యాలయంలో అప్పగిస్తున్నారన్నారు. నిర్దేశించిన సమయంలో సర్వే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్, సూపర్వైజర్లు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

# మంథని ఆర్ఆర్ వైన్స్‌పై ఎక్సైజ్ ఈఎస్‌కు పిర్యాదు

**- జిల్లా బిజెపి అధికార ప్రతినిధి క్రాంతి**

**మంథని – ప్రభాతవార్త**



మంథని పట్టణంలోని ఆర్ఆర్‌వైన్స్ ప్రభుత్వ నిబంధ నలకు విరుద్ధంగా నిర్వహి స్తున్న కార్యకలాపాలపైన మైనర్లకు మద్యం విక్రయాలు చేయటంపైన సోమవారం జిల్లా ఎకై ్సజ్ సూప రిండెంట్ మహిపాల్‌రెడ్డికి బిజెపి జిల్లా అధికార ప్రతినిది పోతరవేణి క్రాంతికుమార్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబందనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న ఆర్ఆర్ వైన్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకొంటూ వైన్‌షాపును సీజ్ చేయాలని ఆయన కోరారు. మైనర్లకు మద్యం విక్రయాలపైన హైదరాబాద్‌లోని బాలల సంక్షేమ కార్యాలయంలో ఆధారాలతో సహా పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# పోగుల లత న్యాయ పోరాట కమిటి ఏర్పాటు

సారంగాపూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల లత నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట గ్రామంలో హత్య గురైంది అని తల్లి మల్లీశ్వరి పేర్కొన్న సంఘటన లో "పోగుల లత పేరుతో న్యాయ పోరాట కమిటీని" ఏర్పాటు చేసినట్లు సోమవారం తెలిపారు. ఇకనుండైనా ఇలాంటి వరకట్నపు హత్యలు, వేధింపులు, హింసలు జరుగ కూడదని ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, హక్కుల సంఘాలు ఏకమై ఈ కమిటీని నియామకం చేపట్టారన్నారుపోగుల లత న్యాయ పోరాట కమిటి కన్వీనర్‌గా ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేస్తు న్న వెల్గొండ పద్మను నియమించారు. చైతన్య మహిళా సంఘం ప్రతినిధులు కే.శ్రీదేవి, వొటా ర్కర్ శ్రీదేవి, హక్కుల సంఘాల ప్రతినిధులు అయిన అరిగెల పద్మ, పుల్ల సుచరిత, సుశీల తో పాటు మృతురాలి తల్లి పోగుల మల్లేశ్వరి లను కో కన్వీనర్లు గా నియమించారు. ఈ కమిటి పోగుల లత న్యాయ పోరాట కమిటి గా పని చేస్తూ, ఆమె హత్య పట్ల చట్టపరంగా సరైన న్యాయం జరిగేంత వరకు ఉద్యమాలు, ఆందోళనలు చేపట్టాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. త్వరలో సరైన ప్రణాళికతో కార్యాచరణ ప్రారంభం చేస్తామని ప్రకటించారు. జగిత్యాల జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో వరకట్నపు హత్యలు, హింసలు, వేధింపులు, మహిళలపై గృహ హింసలు, దాడులు జరుగకుండా ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని ఈ కమిటీతో పాటు హాజరైన ప్రజా సంఘాల ప్రతి నిధులు పేర్కొన్నారు.

# 26న దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయండి

### సిఐటియు కార్యదర్శి ముత్యంరావు

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త :

నవంబర్ 26న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ముత్యం రావు పిలుపునిచ్చారు . సోమవారం సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలకు ప్రతిఘటనగా నవంబర్ 26న దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయని, అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గత బడ్జెట్లో పన్నుల విధానంలో తెచ్చిన మార్పుల మూలంగా నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, విద్య, వైద్యం సామాన్యులకు అందకుండా పోయిందని, నిరుద్యోగం తీవ్రతరం అవుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటు చేయడం మూలంగా ఉపాధి



తగ్గి, రిజర్వేషన్లు ఎగిరిపోతున్నాయని, సామాజిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కడారి సునీల్, బూడిద గణేష్, తోకల రమేష్, అశోక్, భీమన్న, సిపల్లి రవీందర్ పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చడంతో మిత్ర పరుగులు సూక్ష్మ జీవులు నశిస్తాయి

ఓదెల ప్రభాతవార్త :



ఓదెల మండలం లో కూలనూర్, ఓదెల గ్రామాల్లో వరి పంట కోసిన పంట క్షేత్రాలను పెద్దపల్లి డివిజన్ ఏడిఏ శ్రీనాథ్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ , రైతు సోదరులు వరి పంట కోసిన తరువాత వరి కొయ్య లకు నిప్పంటించి కాలుస్తున్నారు. దీని వలన, భూమి లో వుండే వ్యవసాయ మిత్ర పురుగులు మరియు సూక్ష్మ జీవులు నశిస్తున్నాయి అన్నారు. కొయ్యలు కాల్చడం వలన భూ కర్బన పదార్థం స్థాయి తగ్గడం తో పాటూ వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని రైతులకు పలు సూచనలు చేశారు. వరి కోత మెషీన్స్ ద్వారా పంట కోసేటపుడు వరి గంట మొదటికి కోయడం. వరి కోత ల తరువాత వరికొయ్యాలను నీరు పెట్టి కలియదున్ని ఎకారకు 50 కేజీ ల ఌఌ (సూపర్) మరియు 1012 కేజీ ల యూరియా చల్లాడం ద్వారా వరి కొయ్యాలు 2025 రోజుల్లో పూర్తిగా కుళ్లిపోయి తరువాత పంట కి మంచి పోషకాలు అందిస్తాయి. దీని వలన పంట కి అవసరం అయిన ఎరువుల వాడకం తగ్గి రైతు కి పెట్టుబడి తగ్గుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ ఏ ఈ ఓ లు రాకేష్ సంధ్య రైతులు ఉన్నారు.

## పేదలకు భోజనం

పాలకుర్తి ప్రభాతవార్త:

బసంతనగర్ రజ్వీ కాలనీకి చెందిన కొంతమంది యువకులు గత మూడు సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా యాచకులకు తోపాటు నిరుపేదలకు భోజనము వస్త్ర దానము నిర్వహిస్తున్నారు. స్వచ్ఛమైన భోజనంతోపాటు మంచినీళ్ల బాటిల్ కూడా అందించడం జరుగుతుంది అని నిర్వాహకుడు ఇంతియాజ్ హుస్సేన్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సోమవారం రాజీవ్ రహదారి వెంట ఉన్న పలువురు కి భోజనం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలలో సాదిక్ భాషా, మహమ్మద్ హర్షద్ అస్విత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అధ్యక్షుడిగా కొలిపాక

### -సిఐని సన్మానించిన అథ్లెటిక్స్ కార్యవర్గం

పెద్దపల్లి ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో అధ్య క్షుడిగా కొలిపాక శ్రీనివాస్ ,ఉపాధ్య క్షులుగా పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ప్రధాన కార్యదర్శిగా కొమ్ముగట్టయ్య, సహాయ కార్యదర్శులుగా సురేష్ ,ప్రణయ్, దుర్గాప్రసాద్, అన్వేష్, కోశాధికారిగా ఎండి జావిద్, కార్యవర్గ సభ్యులుగా మోనిక ,అజయ్ ,రాజేందర్, రాజు,సురేష్ విష్ణు లను ఎన్నుకున్నట్లు ఎన్నికల ఇన్చార్జి రాజా గౌడ్ ప్రకటించారు. అనంతరం కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేసి పిల్లలు క్రీడల్లో లో రానిచ్చేలా చేస్తానన్నారు. క్రీడలు శారీరక ఎదుగుదలకు దోహదపడతాయన్నారు . పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థులు రోజు ఉదయమే లేచి వాకింగ్ ఇతర క్రీడలను అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలను గ్రౌండ్ కు వెళ్లే విధంగా ప్రోత్సహించాలన్నారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యవర్గం సిఐని ఘనంగా సన్మానించారు.

## హన్మాజీపేట్‌లో ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ హన్మాజీపేట్ గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డు దామోదర్ బావ ఇట్నేని రమేష్ గుండెపోటుతో ఆదివారం రోజున మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట నాయకులు బాల ముకుందం,చందా శేఖర్,మహేష్,గుంటి రవి,నరేష్,నాయకులు ఉన్నారు.



## జేఎన్టీయూహెచ్ లో ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్షలు

### - కేవలం 36 మంది మాత్రమే హాజరు

రామగిరి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ త్రీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.మంథని జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా జరిగిన పరీక్షలో కేవలం 36 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. సోమవారం జరిగిన పరీక్షలో 768 మంది అభ్యర్థులకు గాను 281 మంది మాత్రమే హాజరయ్యారు.487 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. నిర్ణీత సమయానికి రాకపోవడంతో ఒక అభ్యర్థిని పరీక్ష వ్రాసేందుకు అనుమతించలేదు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంథని సీఐ రాజు గౌడ్, రామగిరి ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న వితరణ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని నీరుకుల రోడ్డులో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అయిల రాధ రమేష్ అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు అయ్యప్ప స్వామి భక్తులు అన్న ప్రసాద వితరణలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు మిట్టపల్లి మురళి, అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ, అబ్బు బుచ్చిరెడ్డి, పల్లా సత్తయ్య , ప్రభాకర్ , టికే తిరుపతి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో పనికోసం వచ్చి చనిపోయిన గంగయ్య నిరుపేద కుటుంబానికి దహన సంస్కారాలకు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 4000/ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు,కాంగ్రెస్ పాల్గొన్నారు.

## గణపతి దేవాలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా శ్రీరామలింగేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన గణపతి ఆలయంలో అర్చకులు సోమవారం అభిషేకం నిర్వహిం చారు.ఉదయం వేళలో అర్చకులు,వేద పండితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, హారతి, మంత్రపుష్పం,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి,శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయాలను దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ర్టీ మండల ఉపాధ్యక్షులు ఈర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడకు సిఎం వరాల జల్లు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజ్ఞప్తికి స్పందన**

**- రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.76కోట్ల నిధులు విడుదల**

**- ప్రధాన రోడ్డుకు రూ.47కోట్లు మంజూరు**

**- 127.65 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**- హర్షం వ్యక్తం చేసిన నియోజక వర్గ ప్రజలు**

**- ఫలిస్తున్న ఆది శ్రీనివాస్ కృషి**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గంపై సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రిని కలిసినప్పుడల్లా ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేయడంతో నియోజక వర్గంలోని అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. గత ప్రభుత్వాల పాలనలో రాజన్న ఆలయ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వేములవాడ నియోజక వర్గానికి రూ.127కోట్లు విడుదల చేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 76 కోట్లు కేటాయించారు. అదేవిధంగా రాజన్న ఆలయ ప్రధాన ద్వారం నుంచి బ్రిడ్జి వరకు రోడ్డును వెడల్పు చేసేందుకు 47.85 కోట్లు మంజూరు చేశారు. మూలవాగులో ఉన్న బతుకమ్మ తిప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు నూతన డ్రైనేజీ నిర్మాణానికి 3.8కోట్ల పనులకు పరిపాలన ఆమోదం తెలిపారు. ఈ నెల 20వ తేదీన వేములవాడలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలోముందస్తుగానే వేములవాడ అభివృద్ధికి భారీగా నిధులను విడుదల చేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాజరాజేశ్వర స్వామి ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు సంబంధించి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

**ఫలిస్తున్న ఆది శ్రీనివాస్ కృషి**

వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభివృద్ధిపై ప్రధాన దృష్టి సారించారు. వేములవాడ అసెంబ్లీ నుంచి శాసన సభకు ఎన్నికైన ఆయన ఆది నుంచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే ఉన్నారు. తరుచుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తూ నియోజక వర్గంలో ఉన్న సమస్యలపై విజ్ఞప్తి చేస్తూ వస్తున్నారు. రాజన్న ఆలయం అభివృద్ధి చేయాలని ప్రధాన రోడ్డు వెడల్పు చేయాలని కోరగా, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి పర్యటనకు ముందుగానే 127 కోట్లను విడుదలచేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వేములవాడ నియోజక వర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టనుంది. నియోజక వర్గ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తరుచూ సిఎంను కలుస్తూ చేసిన విజ్ఞప్తులన్ని ఫలించాయి. అభివృద్ధి నిధులు విడుదల కావడంతో వేములవాడ నియోజక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**ప్రజావాణి ఫిర్యాదులు 41**

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్లు బిఎస్ లత,గౌతంరెడ్డితో కలిసి స్వీకరించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41,ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, గౌతంరెడ్డి, కలెక్టరేట్ ఎవో హన్మంతరావు,డిఆర్డీవో రఘువరన్ ,జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల ఆర్డీవోలు,వివిధ జిల్లా స్థాయి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్షలు ముగిశాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో 8వేల 947 మంది అభ్యర్థులకు 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఆదివారం ఉదయం జరిగిన మొదటి పేపర్ పరీక్షకు 4557 మంది అభ్యర్థులు హాజరుకాగా, 4390 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 4440 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4507 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, సోమవారం ఉదయం మూడో పేపర్ పరీక్షకు 4514 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4433 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులున్నారు.



## రాముగుండం కమిషనరేట్ పరిధిలోని 66 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 3 పరీక్ష

**- రెండవ రోజు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సిపి ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

రామగుండం కమిషనరేట్ పరిధిలోని రెండు జిల్లాల్లో 66 పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 3 పరీక్షలు జరుగుతున్నాయని సిపి ఎం.శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్టీపీసీ సెయింట్ క్లేర్, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల జోన్ పరిధిలోని సిసిసి నస్పూర్ సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల, ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, మంచిర్యాలలోని ఆర్‌బిహెచ్‌వి స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్ర స్థాయి సిపి సోమవారం సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూం తరలింపు గురించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిపి వెంట మంచిర్యాల డిసిపి భాస్కర్, గ్రూప్ 3 ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, ఏఆర్ ఏసిపి సుందర్ రావు, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, మంచిర్యాల రూరల్ సిఐ అశోక్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ తదితరులున్నారు



## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**- భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు**

**- స్వామివారిని దర్శించుకున్న లక్ష మంది భక్తులు**

వేములవాడ, ప్రభాతవార్త.

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. సత్యనారాయణ వ్రతం, కల్యాణాలు జరిపించుకున్నారు. స్వామివారి దర్శనానికి ఐదు గంటల సమయం పట్టింది. 80వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. ఉదయం నుంచే మహిళలు భక్తి శ్రద్ధలతో ఆలయం ముందు రావి చెట్టు వద్ద దీపాలు వెలిగించారు.

**ఆలయంలో ప్రత్యేక పూజలు...**

కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆలయంలోని కల్యాణ మండపంలో వైభవంగా మహాలింగార్చన గావించారు.

## ఢిల్లీలో గస్తీ... గల్లీలో కుస్తీ అన్నట్లుగా బిజెపి, బిఆర్ఎస్ వ్యవహారం

**- కాంగ్రెస్ ప్రజాపాలనపై కెటిఆర్‌వి అక్కరకు రాని ఆరోపణలు**

**- మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం**

**- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఢిల్లీలో గస్తీ... గల్లీలో కుస్తీ అన్నట్లుగా బిజెపి, బిఆర్ఎస్ వ్యవహారం ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా రాజురా నియోజక వర్గంకు వెళ్తున్న ఆయన సోమవారం గోదావరిఖనిలోని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని అంటున్నారని, అంటే దీనికి అర్థం బిజెపికి ఓటు వేయమనా అని ప్రశ్నించారు. బిజెపికి తెలంగాణలో దోస్తు బిఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. కెటిఆర్ కాంగ్రెస్ ప్రజా పాలనపై పదే పదే అక్కరకు రాని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో బిజెపి పార్టీకి తెలంగాణలో అండదండలు అందించిన తెలంగాణ ద్రోహులు మీరని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని, తమ పార్టీ గెలుపు ఎవరూ కూడా ఆపలేరని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులున్నారు.

